VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెంA 193

విశాలాంధ్ర

సంపుటి 7 ● విజయవాడ శుక్రవారం జ్యేష్ఠం 2-1880 [మే 23-1958] ● సంచిక 62

705985

అ. భా. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

29, 30, 31 తేదీల్లో డార్జిలింగ్‌లో

న్యూఢిల్లీ, మే 22

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం డార్జిలింగ్‌లో ఈ నెల 29, 30, 31 వ తేదీలలో జరుగుతుందని కార్యదర్శులలో ఒకరైన శ్రీ ఇంద్రజిత్ గుప్త ప్రకటిస్తున్నారు.

23—5—58 రాత్రి గం 9 లకు
విజయవాడ - శ్రీ దుర్గా కళామందిరంలో
అనేక తెలుగు చిత్రాలలో మనోరంజకంగా నటించి నాట్య కళా ప్రదర్శన చేసి ఆంధ్ర ప్రజల అభిమానమును చూరగొన్న ప్రముఖ సినీ నటీమణి
ఇ. వి. సరోజ
& పార్టీచే గొప్ప నృత్య ప్రదర్శనములు
రేట్లు రు. 15, 10, 5
గంగినేని - శ్రీ సీతాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణం నిమిత్తం

నాగార్జునసాగర్ కుడికాలువను పెంచాలని బోర్డు నిర్ణయం

డామ్ నిర్మాణవ్యయం మరొకపదికోట్లు పెరగవచ్చునని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి వెల్లడి

కేంద్రం అదనపు మొత్తం మంజూరు చేస్తేనే 1962 నాటికి నీటి సరఫరా సాధ్యమని వివరణ

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, మే 22

నాగార్జునసాగరు కుడికాలువ నీటిపారుదల స్తోమతను 13 వేల క్యూసెక్కులనుంచి 21 వేల క్యూసెక్కులకు పెంచాలని నాగార్జున సాగర్ బోర్డు సమావేశంలో నిన్న నిర్ణయించారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిక్కడ జరిగిన పత్రికా గోష్టిలో నాగార్జునసాగర్ బోర్డు సమావేశంలో చేసిన నిర్ణయాలను ప్రకటించారు.

నాగార్జునసాగర్ డామ్ నిర్మాణం అనుకున్న ప్రకారం చురుకుగా సాగిపోతున్నదనీ, ఈ ఉక్కు, సిమెంటు ధరలు పెరిగినందువల్ల నాగార్జున సాగర్ డామ్ నిర్మాణ వ్యయం మరొక పదికోట్లు పెరగవచ్చుననీ ముఖ్యమంత్రి తెలిపారు. 122 కోట్లతో ఈ డామ్ నిర్మాణం పూర్తిచేయవచ్చునని అంచనా వేసుకోగా ఆ అంచనా ఇప్పుడు 132 కోట్లకు పెరిగే అవకాశం కలదన్నారు.

సాలీనా పదికోట్ల రూపాయలు ఖర్చు చేయవచ్చునని మొదట్లో భావించామనీ, దాని బదులులో ఏడుకోట్లకుమించి ఖర్చు చేయలేకపోతున్నామనీ, కేంద్రం తగినంత మొత్తం మంజూరు చేయకపోవటమే ఇందుకు కారణమనీ, అందుచేత రెండో ప్రణాళిక ముగిసేటప్పటికి - 1962 నాటికి - డామ్ నిర్మాణంలో సగం పనిమాత్రమే పూర్తికాగలదనీ, మొత్తం నిర్మాణం మూడో ప్రణాళికలో పూర్తిచేయవలసిందేననీ ఆయన అన్నారు.

వచ్చే మూడేళ్ళలోనూ కేంద్ర ప్రభుత్వం అదనపు మొత్తం మంజూరు చేస్తేనే, 1962నాటికి ఈ ప్రాజెక్టుక్రింద కొంత భూమికైనా సాగులోకి తీసుకు రావటం సాధ్యమవుతుందనీ, లేకపోతే అదికూడా సాధ్యంకాదనీ ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఆంధ్ర ప్రభుత్వ అభ్యర్థనను కేంద్రం మన్నించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం బహుళార్థ సాధక ప్రాజెక్టుగా పరిగణించటం లేదనీ, ఈ ప్రాజెక్టును జల విద్యుత్ ప్రాజెక్టుగాకూడా మలచినట్లైతే పెట్టిన ఖర్చుకు హెచ్చు ప్రయోజనం లభిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఒక యాత్రాకేంద్రంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదనీ, దీనిని దృష్టిలో వుంచుకొనే డామ్‌వద్ద కొండపై ఒక మ్యూజియమ్‌ను నెలకొల్పటానికి నాలుగైదు లక్షలు కేటాయించాలని ఆయన తెలిపారు. అక్కడ ఒక అతిథి భవనం నిర్మించబోతున్నట్లు ఆయన తెలిపారు. నాగార్జునసాగర్ డామ్‌వద్ద చిన్న విమానాశ్రయాన్ని నిర్మించటానికికూడా అయిదు లక్షలు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.

నాజర్ విశిష్టత

నెహ్రూ ప్రశంస

కైరో, మే 22

ప్రపంచ చరిత్రను కొత్త పంథాకు మలచిన ప్రముఖ వ్యక్తులలో అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ ఒకరని ప్రధాని నెహ్రూ ఒక ఈజిప్టు పత్రికకుఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఈజిప్టు ప్రజలలో నాజర్ విప్లవోత్తేజం కల్పించగలిగారనీ, అరబ్ ప్రజలందరినీ ఒక త్రాటిపైకి తేగలిగారనీ ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు.

లెబనాన్ ప్రజా పోరాటానికి అనుకూలంగా బాగ్దాద్‌లో ప్రదర్శనలు

బీరుట్, మే 20

ఇరాక్-జోర్డాన్ సమాఖ్య ఏర్పడినందుకు, బాగ్దాదు కూటమికి వ్యతిరేకంగానూ, స్వాతంత్ర్యంకోసం లెబనాన్ ప్రజల పోరాటానికి అనుకూలంగానూ, లెబనాన్ అంతరంగిక వ్యవహారాల్లో విదేశీ జోక్యాన్ని నిరసిస్తూ ఇరాక్ రాజధానీ నగర (బాగ్దాద్) వీధుల్లో అనేక ప్రదర్శనలుజరిపారు.

శ్రీ ఎ. కె. గోపాలన్‌కు 'ఆంధ్రపత్రిక' క్షమాపణ

విజయవాడ, మే 22

"భూతలస్వర్గం" అనే శీర్షికతో కేరళను గురించి దుష్ప్రచారం చేస్తూ కొన్ని వ్యాసాలను ఆంధ్రపత్రికలో వరుసగా ప్రకటించుతున్నారు.

ఈనెల 4 వ తేదీన శ్రీ ఎ కె గోపాలన్‌పై కొన్ని ఆరోపణలుచేస్తూ వ్రాసిన వ్యాసంపై శ్రీ గోపాలన్ పంపిన లేఖను, అందుకు సంపాదకులు ప్రకటించిన క్షమాపణను యథాతథంగా ఈక్రింద ఇస్తున్నాం:

శ్రీ గోపాలన్ లేఖ

ఆర్యా,

ఈనెల 4 వ తేదీ ఆంధ్రపత్రికలో భూతల స్వర్గం అనే శీర్షికన వెలువడిన వ్యాసం చూశాను. ఆ వ్యాసంలో వివరించిన ఆరోపణలలో నిజమే మాత్రం లేదని విశదం చేస్తున్నాను. కన్ననూరు జిల్లాలో నేను 300 ఎకరాల భూమిని సంపాదించి, దాని మంచిచెడుల వ్యవహారాలను చూచేందుకు ఇంకొకర్ని నేను నియమించాననీ, భూమి సన్నకారుల శాసనం నుంచి తప్పించుకొనేందుకు అధీనములలో [illegible] తోటను వుంచుతున్నాననీ ఆ వ్యాసంలో ఉన్నది. ఈ సమాచారం ఎక్కడినుంచి మీకు వచ్చిందో తెలియదు. మొదట్నించి చివర దాకా ఇదంతా అబద్ధం. ఆవగింజంత నిజమైనా లేదు ఇందులో. కనుక ఈ ఆరోపణలలో నిజమేమీ లేదని మీ పత్రికలో వివరించవలసినదిగా కోరుతున్నాను.

న్యూఢిల్లీ, ఎ. కె. గోపాలన్,
పార్లమెంటు సభ్యుడు.

[1958 ఏప్రిల్ 'ఫ్రీడమ్ ఫస్ట్' సంచికలోని "కేరళ అండర్ ది కమ్యూనిస్ట్స్" అనే వ్యాసాన్ని తెలుగులో "భారతదేశంలో భూతల స్వర్గం" అనే శీర్షికన వ్యాసాలుగా మేము ప్రకటించాము. అందులో శ్రీ గోపాలన్ గురించి పాఠకులకు దురభిప్రాయాలను కలిగించినందుకు విచారపడుతున్నాము. శ్రీ గోపాలన్ గౌరవ ప్రతిష్టలను కించపరిచే ఉద్దేశంతో ఆ వ్యాసాలను ప్రకటించలేదని వివరిస్తున్నాము-[సం]]

— మే 20

'పారిస్‌ను పట్టుకుంటాము'

అల్జీరియాలో ఫాసిస్టుల ఆశ

అల్జీర్స్, మే 21

"మనమంతా కలిసి పారిస్‌లోని అధ్యక్ష భవనం చాంప్స్ ఎలిసీస్‌కు పురోగమిద్దాం" అంటూ అల్జీరియాలోని ఫ్రెంచి సర్వసేనాని జనరల్ రావుల్ సలాన్ నేడిక్కడ 8 వేల మంది ఫాసిస్టులను ఉద్బోధిస్తూ ప్రసంగించారు.

"సైన్యం పారిస్‌ను ముట్టడించాలి" అంటూ నినాదాలిస్తూ 8 వేల మంది ఫాసిస్టులు నేడు అల్జీర్స్‌లోని ప్రభుత్వ భవనంముందు ప్రదర్శన జరిపారు. వీరిలో హెచ్చుమంది యూరోపియనులు.

ప్రభుత్వ భవనం బాల్కనీలో నిలబడి జనరల్ రావుల్ సలాన్ మనమంతా కలసి "చాంప్స్ ఎలిసీస్‌కు పురోగమిద్దాం" అని ఆ ప్రదర్శకులకు హామీ ఇచ్చాడు.

ఫ్రాన్సులో జనరల్ డిగాలీ అనతికాలంలోనే అధికారంలోకి రావటం తథ్యమని ప్రస్తుతం అల్జీర్స్‌లోవున్న డిగాలీ అనుచరుడు జాక్వెస్ సౌస్టెలీ గట్టిగా నమ్ముతున్నట్లు అతనికి సన్నిహితంగా [illegible] అంటున్నారు.

పియరీ ప్లిమ్లిన్ ప్రభుత్వంతో రాజీ పడటం అంటూ జరగబోదని అల్జీరియాలోని ఫాసిస్టు కమిటీ నాయకులలో ప్రముఖుడైన అలైన్ డిసెరిగ్నీ నేడు ప్రకటించాడు.

ప్రస్తుత ప్రభుత్వాన్ని కూలద్రోయటమే మా ధ్యేయం. సైన్యం మా పక్షాన వుంది. అల్జీరియాలోని పరిస్థితిని మార్చటం ఇక ఎవరి తరమూ కాదు. డిగాలే ప్రభుత్వాన్ని మాత్రమే మేము అంగీకరిస్తాం అని అతను అన్నాడు.

ఈవేళ అల్జీర్స్‌లో కొంతవరకు ఉద్రిక్తత తగ్గిపోయింది. ప్రజలు మళ్లీ ఎవరి పనులలో వారు నిమగ్నులైయ్యారు.

ఫ్రెంచి పార్లమెంటు ఎగువసభ వారు ప్రభుత్వానికి అల్జీరియాలో విశేషాధికారాలు ఇచ్చే బిల్లుపై నేడు చర్చ జరిపింది. ఈ బిల్లును దిగువ సభ ఇంతకుముందే ఆమోదించిన సంగతి పాఠకులకు విదితమే.

ఎగువసభలో ఈ బిల్లును ప్రతిపాదిస్తూ ప్రధాని ప్లిమ్లిన్ ఇలా చెప్పారు:

అల్జీరియాలో కొన్ని ముఖ్యమైన సంస్కరణలు ప్రవేశపెట్టటానికి అక్కడి ఫ్రెంచివారు ఇప్పుడు తమ సుముఖతను వెలిబుచ్చుతున్నారు. నూతన అల్జీరియాను నిర్మించటంలో ఈ పరిణామం మనకు చాలాతోడ్పడుతుంది.

అల్జీరియాలో సైనిక పరిస్థితిని పరిశీలించేందుకు నిమిత్తం కొత్త సర్వసైన్యాధ్యక్షుడు [illegible] లోరిలాను తాను అల్జీర్స్ పంపిస్తున్నట్లు ప్రధాని ప్లిమ్లిన్ ఎగువసభలో వెల్లడించారు.

అనేకచోట్ల ఫాసిస్టు ప్రతికూల సంఘాల స్థాపన

ఇది ఇలా వుండగా ఫ్రాన్సు దేశమంతటా పలుచోట్ల ఫాసిస్టు ప్రతికూల ప్రజా సంఘాలు స్థాపించబడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఒంటరిగా 150 చోట్ల స్థానిక సంఘాలు స్థాపించబడినట్లు "ఫాసిస్టు ప్రతికూల ప్రతిఘటనా సంఘం" వారు ప్రకటించారు.

నిన్న "కస్తీ" ఎక్స్‌ప్రెస్‌కు సంబంధించి దుర్ఘటనలో చనిపోయినవారి సంఖ్య 28 కు పెరిగింది.

కేరళ విద్యాబిల్లుపై సుప్రీంకోర్టు అభిప్రాయాలు

న్యూఢిల్లీ, మే 22

కేరళ విద్యాబిల్లులో పాఠశాలల స్థాపన, గుర్తింపులకు సంబంధించిన 3 (5) వ క్లాజు, అదే బిల్లులోని 14, 15, 20 క్లాజుల ప్రకారం విద్యా సంస్థలపై నిబంధనలను విధించినంత మేరకు రాజ్యాంగంలోని 30 (1) ఆర్టికల్‌కు విరుద్ధమని సుప్రీంకోర్టు నేడుతన అభిప్రాయం ప్రకటించింది.

రాజ్యాంగంలోని 30 (1) ఆర్టికల్ ప్రకారం మైనారిటీ మతాలవారు తమకు నచ్చినవిధంగా సంస్థలను స్థాపించుకొని, నిర్వహించుకొనే హక్కు కలదు.

అయితే, కేరళ విద్యాబిల్లులోని 3 (5) క్లాజు గానీ, 15 వ క్లాజు గానీ రాజ్యాంగంలోని 14 వ ఆర్టికల్ (శాస్త్రరీత్యా అందరికీ సమాన రక్షణ) విరుద్ధంమాత్రం కాదని సుప్రీంకోర్టు భావించింది.

కేరళ విద్యాబిల్లులోని 3(5), 15వ క్లాజులప్రకారం రాష్ట్రప్రభుత్వానికి పాఠశాలలస్థాపన గుర్తింపు పాఠశాలల స్వాధీనం హక్కులు ఏర్పడతాయి.

అలాగే కేరళబిల్లులోని 33 వ క్లాజు (ఈ బిల్లుకు సంబంధించిన విషయాలలో ఇంజంక్షన్లు ఇచ్చే అధికారం కోర్టులకు వారు అన్న క్లాజు) కూడా రాజ్యాంగంలోని 226 వ నిబంధనకు విరుద్ధం కాదని సుప్రీంకోర్టువారు అభిప్రాయ పడ్డారు.

కేరళ విద్యాబిల్లు రాజ్యాంగ సూత్రాలకు భంగం కల్గిస్తున్నంతవరకు తెలియజేయాలని రాష్ట్రపతి సుప్రీంకోర్టును కోరిన సంగతి పాఠకులకు విదితమే. రాష్ట్రపతి నివేదనకు సుప్రీంకోర్టు ఈవేళ తన అభిప్రాయాలను తెలియజేసింది.

* * *

మణిపూర్‌లో శాంతి భద్రతలు సంతృప్తికరంగా వున్నాయని మణిపూర్ చీఫ్ కమిషనర్ శ్రీ జె ఎమ్ ఎస్ రాయ్ నేడన్నారు.

ఆంధ్రప్రదేశ్ రైతుమహాసభ నేడే ప్రారంభం

వైరా, మే 22

ఆంధ్ర ప్రదేశ్ ప్రథమ రైతు మహాసభ ఖమ్మం సమీపంలోవున్న వైరాలో రేపు ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతుంది.

ప్రదేశ్ రైతు మహాసభ సందర్భంలో, ఊరంతా కోలాహలంగా ఉన్నది. మహాసభ జరిగే ఆవరణాన్ని, గ్రామ వీధులను చక్కగా అలంకరించారు.

పంచాయితీ కమిటీవారు నీటి సరఫరా నిమిత్తం చలివేంద్రం పెట్టారు. స్వీపర్లను నియమించి, మరుగుదొడ్లను నిర్మించి గ్రామ పారిశుద్ధ్యంకోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. రోడ్ల మొగలలో పెట్రోమాక్స్ లైట్లు పెట్టించారు.

గండగలపాడు పూసలపాడు, బ్రాహ్మణపల్లి యువకులు మహాసభ సన్నాహాలలో ఆహ్వానసంఘానికి చాలా తోడ్పడ్డారు. వైరాపచారి, టీస్టాలు, సైకిల్ షాపులు, బట్టల షాపులు, బట్టల దుకాణాలవారు అలంకరణకు కావలసిన సామగ్రి ఉచితంగా సప్లయిచేశారు. మహాసభ అలంకరణకై శ్రీ బోధా జానగారు చేసినకృషి ప్రశంసనీయమైనది.

ప్రతినిధులకు సూచన

ప్రదేశ్ మహాసభకు వచ్చు ప్రతినిధులు 22 రాత్రి 9-30 కు, జనతా ఎక్సుప్రెస్‌లోగాని, 10-30 పూరీ ఎక్సుప్రెస్‌లోగాని, విజయవాడలో ఎక్కి ఖమ్మంలో దిగాలి. అక్కడ నుండి వైరా 16 మైళ్లు, ఉదయం గం. 5½ ల నుండి వైరాకు బస్సు లుంటాయి

* * *

చరిత్రను నూతనపుంతని పట్టించిన వారిలో నాజర్ ఒకరని ఈజిప్షియన్ జర్నలిస్టుకిచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

'దేశప్రజలను కమ్యూనిస్టు-కమ్యూనిస్టేతర వర్గాలుగా చీల్చటానికి యత్నించవద్దు'

కేరళలోని ప్రతిపక్షాలకు శ్రీ నంబూద్రిపాద్ విజ్ఞప్తి

తిరువనంతపురం, మే 21

దేశ ప్రజలను కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర వర్గాలుగా చీల్చటానికి ప్రయత్నించవద్దనీ, అలాంటి ప్రయత్నం దేశ శ్రేయస్సుకు హానిమాత్రమే చేకూర్చగలదనీ వివరిస్తూ కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ జరిగిన బహిరంగసభలో కాంగ్రెసు, తదితర ప్రతిపక్షాలకు ఒక విజ్ఞప్తి చేశారు.

దేవికుళం నియోజకవర్గం ఉప ఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి విజయం పొందిన సందర్భంలో తిరువనంతపురంలో స్థానిక కమ్యూనిస్టు కమిటీ వారు ఒక బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఆ సభలో శ్రీ నంబూద్రిపాద్ తోపాటు, కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ పి. రామమూర్తి, కేరళ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్ గార్లుకూడా ప్రసంగించారు.

శ్రీ నంబూద్రిపాద్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఇవి:

కాంగ్రెసు, తదితర ప్రతిపక్షాలు కనుక గుడ్డి కమ్యూనిస్టు వ్యతిరేకతతో వ్యవహరిస్తూ, దేశప్రజలను కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర వర్గాలుగా చీల్చాలని ప్రయత్నించితే, ఎట్టి ప్రయోజనమూ చేకూరబోదు. పైగా జాతీయ ప్రయోజనాలకు ఆ ప్రయత్నం హాని చేకూర్చుతుంది.

దేవికుళం ఉపఎన్నిక ఫలితం నేర్పుతున్న గుణపాఠాలను ప్రతిపక్షాలవారు గ్రహించాలి. తమ వైఖరిని గురించి పునరాలోచించుకోవాలి. రాష్ట్ర ప్రజలను ఈ నాడు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటంలో వారు ప్రభుత్వంతో సహకరించాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ఎన్నికలు: కమ్యూనిస్టుల పునరాలోచన

1955 లో ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ పొందిన పరాజయాలకు గల మూల కారణాలేమిటో తెలుసుకొనేందుకు మేము దీర్ఘంగా యోచించాం; ఆత్మ పరిశోధన చేసుకొన్నాం; పార్టీ కార్యక్రమంలో తీసుకురావలసిన మార్పులను గురించి పునరాలోచించుకొన్నాం. అలాగే కేరళ కాంగ్రెసు నాయకులుకూడా తాము 1957లోను, ఈ ఉపఎన్నికలోను ఎందుకు పరాజయం పొందవలసి వచ్చిందో కొంత తాము ఆత్మపరిశీలన జరుపుకోవాలి. కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలవారు వ్యతిరేకించరాదని నేను చెప్పటంలేదు; అయితే వారు నిర్మాణాత్మకమైన ప్రతికూలతను ప్రదర్శించాలని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను" అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

లెబనాన్ అధ్యక్షుని పరారీ?: డమాస్కస్ రేడియో కథనం

డమాస్కస్, మే 21

లెబనాన్ అధ్యక్షుడు కామిల్ చామూన్ స్వదేశం నుంచి పారిపోవటానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకొన్నాడని డమాస్కస్ రేడియో ప్రకటించింది.

డమాస్కస్ రేడియో తన కార్యక్రమాన్ని తాత్కాలికంగా ఆపుచేసి మరీ ఈ వార్తను ప్రసారం చేసింది. ఈ రేడియో కథనం ప్రకారం లెబనాన్ అధ్యక్షుడు కామిల్ చామూన్ తన భార్యను, కొడుకులను, కోడళ్ళను విమానంఎక్కించి స్విట్జర్లాండ్ దేశానికిపంపించివేశాడనీ తానుకూడా క్షణంలోనైనా పరారీ కావటానికి వీలుగా అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడనీ తెలుస్తోంది.

అంతకుముందు లెబనాన్ అధ్యక్షుడు కామిల్ చామూన్ బీరుట్‌లో పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఇలా చెప్పారు:

లెబనాన్ ప్రభుత్వం తన పశ్చిమ రాజ్యాల అనుకూల వైఖరిని ఎట్టి పరిస్థితులలోను విడనాడబోదు. లెబనాన్ ప్రభుత్వ విధానాలను మార్పించేందుకు కొంతమంది దేశంలో ఈ తిరుగుబాటును ప్రారంభించారు.

లెబనాన్ అంతరంగిక వ్యవహారాలలో ఐక్య అరబ్ రిపబ్లిక్ జోక్యం కల్పించుకొంటున్నదనీ, తిరుగుబాటు దార్లకు సహాయం చేస్తున్నదని చామూన్ ఆరోపించారు. ఈ విషయమై చర్చించేందుకు అరబ్ లీగ్ ప్రత్యేక సమావేశం జరపాలని తాను అరబ్ లీగ్ కార్యదర్శికి సూచించినట్లు ఆయన తెలిపారు.

దేశంలో కొన్నిచోట్ల ఇంకా పోరాటం కొనసాగుతునే వున్నదని లెబనాన్ అధ్యక్షుడు [illegible]

ఆంధ్రప్రదేశ్ అంతటా విజయవంతముగా ప్రదర్శింపబడుతూంది!
నేషనల్ టాకీ డిస్ట్రిబ్యూటర్సు సమర్పించు శివకామి వారి
వీరఖడ్గము
నిర్మాత
కె. మునిరత్నం
మాటలు
పాలగుమ్మి
పాటలు
ఆరుద్ర

విళంబినామ సంవత్సర
చాంద్రమాన జ్యేష్ఠమాసం
శుద్ధ పంచమి రా॥ 11-23
పునర్వసు మ॥ 1-43

విశాలాంధ్ర

శుక్రవారం 23-5-58
శకమాన జ్యేష్ఠం 2-1880

కొచ్చిన్ రేవులో నౌకా నిర్మాణ కేంద్రం

భారత దేశంలో రెండవ నౌకా నిర్మాణ కేంద్రానికి అనువైన స్థలాన్ని సూచించేందుకు నియమించబడిన బ్రిటిష్ నిపుణులసంఘం తన నివేదికను భారత ప్రభుత్వానికి అందచేసింది. అయిదు రేవు పట్టణాలను పేర్కొని, వాటిలో నౌకా నిర్మాణ కేంద్ర స్థాపనకు సౌకర్యాలు కలవని తెలియచేసింది. ఈ అయిదింటిలోను, కేరళలోని కొచ్చిన్ రేవుకు ప్రథమ స్థానం ఇచ్చింది. బొంబాయిలోని, కాండ్లా, మజగాం, ట్రోంబే రేవులు, కలకత్తా సమీపంలోని గేవల్ ఖలీ రేవు, మిగతా నాలుగు స్థలాలుగా సూచించింది.

కొచ్చిన్ రేవులో నౌకా నిర్మాణానికి గల ప్రత్యేక సౌకర్యాలను వివరిస్తూ నివేదిక, ఈ రేవుకు బాగా అభివృద్ధి అయ్యే అవకాశమున్నదని స్పష్టం చేసింది. నౌకా నిర్మాణ పరిశ్రమ కవసరమైన సహాయక పరిశ్రమలు, రోడ్డు రవాణా సౌకర్యాలు, కొచ్చిన్ రేవువద్ద కలవని, పరిశ్రమలలో ఇంతకు ముందే నైపుణ్యం సంపాదించిన కార్మికులుకూడా సమీపంలో పుష్కలంగా లభిస్తారని తెలియజేసింది. ఇంజనీరింగ్ దృష్ట్యా కొచ్చిన్ రేవు కొన్ని లోపాలు కలిగి ఉన్నప్పటికీ, ఈ లోపాలను తేలికగా తొలగించవచ్చునని కూడా నివేదిక తెలియజేసింది.

మిగతా నాలుగు స్థలాలు, కాండ్లా, మజగాం, ట్రోంబే, గేవల్ ఖలీ లాగోగులను నివేదిక చర్చించింది. ఈ నాలుగు ప్రాంతాలకంటె, కొచ్చిన్‌లో అధిక సౌకర్యాలు కలవని వివరించింది.

భారతదేశంలో నౌకా నిర్మాణ పరిశ్రమ చాలా ప్రాథమిక దశలో ఉంది. విశాఖలోని హిందూస్థాన్ నౌకా నిర్మాణ కర్మాగారం ఒక్కటే మనకు గల ఏకైక కేంద్రం. ఈ కారణంవలన మన విదేశీ వ్యాపారం మాత్రమేగాక తీర ప్రాంతాలలోజరిగే వ్యాపారం సైతం ఎక్కువగా విదేశీ నౌకలలో జరుగుతున్నది. ఈ శోచనీయ స్థితిని అంతంచేయాలంటే, దేశీయ నౌకా పరిశ్రమలను సాధ్యమైనంత త్వరలో అభివృద్ధి చేసుకోవటం ఒక్కటే మార్గం.

ద్వితీయ నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఎక్కడ స్థాపించాలనే విషయమై దేశంలోచాలా కాలంగా వాదోపవాదాలు జరుగుతున్నాయి. తూర్పుతీరంలోని విశాఖలో ఒక నౌకా నిర్మాణ కేంద్రం ఇప్పుడేఉన్నది కనుక, ద్వితీయ కేంద్రాన్ని, పశ్చిమతీరంలో స్థాపించాలని, అందులోను ఇంతకు పూర్వమే నౌకా స్థావరాన్ని నావికా శిక్షణాలయాన్ని కలిగిఉన్న కొచ్చిన్ ఇందుకు అన్నివిధాలా తగిఉన్నదని, ప్రజాతంత్రవాదులంతా అభిప్రాయ పడుతున్నారు. అయితే బొంబాయి రాష్ట్రంలోని కాండ్లా, ట్రోంబే మొదలైన రేవులనుకొచ్చిన్‌కు పోటీగా కొందరు ఉత్తరాది రాజకీయ నాయకులు ప్రతిపాదించటంతో, ఈసమస్య కొంత క్లిష్టరూపం ధరించింది. ఈ కారణం వలననే, భారత ప్రభుత్వం, ఈ సమస్యపై నిపుణుల సంఘాన్ని నియమించింది.

నిపుణుల సంఘం కూడా కొచ్చిన్ రేవులోనే, నౌకా నిర్మాణానికి ఎక్కువ సౌకర్యాలున్నవని, స్పష్టం చేసింది. కనుక, స్థల నిర్ణయంపై ఇక వాదోపవాదాలు విరమించి, కొచ్చిన్ రేవులో నౌకా నిర్మాణ కేంద్రాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం పూనుకోవాలి.

కేరళలోని రాజకీయపార్టీల వారందరూ, కొచ్చిన్‌లోనౌకా నిర్మాణ కేంద్రాన్ని స్థాపించాలని ఇదివరకేఆందోళనచేస్తున్నారు. పారిశ్రామికంగా వెనుకబడి ఉన్న కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దృష్ట్యాకూడా అది అవసరమని తెలియజేస్తున్నారు. నిపుణుల నివేదిక కూడా కొచ్చిన్ రేవుకే ప్రథమ స్థానం ఇచ్చింది కనుక కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో ఇక ఎట్టి కాలయాపనచేయక, కొచ్చిన్‌లో నౌకా నిర్మాణ కేంద్రాన్ని స్థాపించాలని కోరుతున్నాము.

దేవికుళంఫలితంపట్ల ఆంధ్రలో ఉత్సాహ సంరంభాలు

విజయవాడ, మే 21

దేవికుళం ఉపఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థిని శ్రీమతి రోశమ్మ పున్నూస్ విజయం విన్నంతనే, ఆంధ్ర ప్రజ, ఊరూరా, వాడవాడలా, ఊరేగింపులుచేసి, సభలు జరిపి, పళ్ళు మిఠాయిలు పంచిపెట్టి, ఆనందోత్సాహాలను ప్రదర్శించారు. కొన్ని ప్రాంతాలలో అక్కడికక్కడ డబ్బు వసూలుచేసి కేరళ కమ్యూనిస్టుకమిటీకి తంతి మనియార్డర్లు పంపించారు. ఈ ఉత్సవాలనుగూర్చి రాష్ట్రం నలుమూలలనుండి 'విశాలాంధ్ర' కార్యాలయానికి వార్తలు చేరుతున్నాయి.

పాలకొల్లులో సోషలిస్టు పార్టీ అభినందనలు

నిన్న రాత్రి 9 గంటలకుపాలకొల్లు పట్టణసోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభలో ప్రసంగిస్తూ సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జాన నాగేశ్వరరావు, దేవికుళం నియోజక ప్రజలు కమ్యూనిస్టుపార్టీకి ఓటు చేసినందుకు ప్రజలను అభినందించారు. కాంగ్రెసు మంత్రులు దేవికుళం నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పటికి కేరళ మంత్రులు, అలా పాల్గొనకుండా ఎంతో నిగ్రహం ప్రదర్శించి ఒక సత్సాంప్రదాయాన్ని నెలకొల్పారని ప్రశంసించారు. ఈ సందర్భంలో ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. నర్సాపురం తాలూకా కమ్యూనిస్టుకమిటీ కేరళ పార్టీకి అభినందన సందేశం పంపింది. 21 న శ్రీ వీరభద్రరావు తేనీటివిందు చేశారు.

నెల్లూరులో

రేడియోలో ఎన్నికల ఫలితం వింటూనే పార్టీ కార్యకర్తలు వార్తను వెంటనే పట్టణమంతా ప్రచారం చేసి, ఔట్లు పేల్చారు. మరుసటి రోజు పట్టణ కమిటీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. నగర కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య అధ్యక్షత వహించారు. మునిసిపల్ కౌన్సిలర్, ప్రముఖ న్యాయవాది అయిన శ్రీ వి. అనంతరామయ్య ప్రసంగిస్తూ కేరళ ప్రభుత్వం అమలు జరుపుతున్న ప్రజానుకూల విధానమే వారి విజయానికి ప్రధాన కారణ మన్నారు.

పెదనలో

ఉపఎన్నిక ఫలితం తెలియగానే ప్రజలు మహానందంతో ఉత్సవం జరిపారు. బ్రహ్మపురంలో 8 మణుగుల బెల్లం పానకం చేసి పంచిపెట్టారు. పాతపేటలో తేనీటివిందు చేశారు. కేరళ పార్టీకి అభినందన సందేశం పంపారు.

మంగమూరులో

వార్త అందగానే యువజనులు పిల్లలకు ఫలహారాలు పంచారు. అనంతరం శ్రీ గోపాలకృష్ణయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ టి అనంతకృష్ణయ్య, శ్రీ ఆదిశేషయ్య ప్రసంగించారు.

అత్కూరులో

శ్రీమతి రోశమ్మపున్నూస్ విజయవార్త అందగానే రైతులూ, కూలీలు పెద్ద ఊరేగింపు చేశారు. రాత్రి బహిరంగసభలో శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణ, శ్రీ అన్నె రామారావు ఉపన్యసించారు.

పొట్టిపాడులో

ప్రజలు ఆనందంతో [illegible] మిఠాయి పంచిపెట్టారు.

గన్నవరంలో

సాయంత్రం బాండువాయిద్యాలతో ఊరేగింపు జరిగింది. రాత్రి శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు ప్రసంగించారు. కేరళ మంత్రివర్గాన్ని, దేవికుళం నియోజకవర్గ ప్రజలను అభినందిస్తూ తీర్మానం చేశారు.

ఉప్పులూరులో

గ్రామప్రజలు అత్యుత్సాహంగా ఉత్సవం జరిపారు. పిల్లలకు, పెద్దలకు మిఠాయి పంచిపెట్టారు. తరువాత ఊరేగింపు, బహిరంగసభ జరిగాయి. [illegible] పంచాయితీ సభ్యురాలు శ్రీమతి యం. రామతులశమ్మ అధ్యక్షత వహించారు.

నర్సరావుపేటలో

20వ తేది ఉదయం రేడియోలో వార్త విని, పట్టణంలో పలు ప్రాంతాల్లో తేనీటి విందులు జరిగాయి. సాయంత్రం మున్సిపల్ కాలనీ మొదలగు కార్మిక పేటల నుండి ఎద్దుల బండ్లపై కమ్యూనిస్టుపార్టీ జెండాలు, బాండు, తప్పెట్లు మొదలగు వాద్యాలతో ఊరేగింపులు బయలు దేరాయి.

తరువాత చాలకుడుగు రామయ్య గౌదరి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ వేమవల్ల శ్రీరాములు, శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

రాజవోలు

ఈ నెల 21న ఊరేగింపు బహిరంగసభ జరిగింది. శ్రీ వేముల సుకుందరావు సభకు అధ్యక్షత వహించారు. పంచాయితీ అధ్యక్షులు శ్రీ దొంతు నాగయ్య ఉపన్యసించారు. అనంతరం కొబ్బరి వడపప్పు పంచిపెట్టారు.

పెదపారపాడులో

ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి విజయవార్తవిని ప్రజలు ఉత్సాహోత్సాహంతో 12 జతల ఎడ్లను కట్టినబండ్లపై కేరళ మంత్రుల ఫోటోలుపెట్టి ఊరేగింపు చేశారు. 4 వందలకుపైగా ఊరేగింపులో పాల్గొన్నారు. ప్రతిఇంటా కొబ్బరికాయలు, హారతులు ఇచ్చి ప్రజలు కేరళ ప్రభుత్వంపైగల విశ్వాసాన్ని ప్రదర్శించారు. తరువాత జరిగిన సభలో శ్రీ దప్పు పానకాలరావు, ఎ. [illegible] గారు ప్రసంగించారు. అనంతరం పప్పు, బెల్లం పంచారు.

కృష్ణాపురంలో

విజయవార్త వినగానే ప్రజలు ఊరేగింపు జెండాప్రతిష్ఠాపన చేశారు. తరువాత ప్రజలకందరికి మిఠాయి పంచారు.

కొమ్ముచిక్కాలలో

నర్సాపురం తాలూకా కొమ్ముచిక్కాల గ్రామ కమ్యూనిస్టు కమిటీ కేరళ ఉపఎన్నికలలో విజయం పొందినందుకు కేరళ ప్రజలకు అభినందన తెల్పుతూ కేరళపార్టీకి రు. 10/- పంపారు.

ఆత్మకూరులో

20వ తేదీ ఉదయం శ్రీమతి రోశమ్మ పున్నూస్ విజయవార్తవిని, పిప్పరమెంట్లు పంచారు. సాయంత్రం ప్రభలుకట్టి మేళతాళాలతో 4 వందల మంది ఊరేగింపు చేశారు. తరువాత పప్పుబెల్లాలు పంచారు.

కాజలో

ఎన్నికల ఫలితం తెలిసిన వెంటనే ఇందుకోసం వేచివున్న ప్రజలు హర్షధ్వానాలు చేశారు. తరువాత 400 అరటిపండ్లు తెప్పించి అందరకు పంచిపెట్టారు.

రేపల్లెలో

మే 19న రాత్రి కేరళ ఉపఎన్నికలు ఫలితాలు తెలిసిన వెంటనే పట్టణకమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన పెద్ద ఊరేగింపు జరిగింది. మందుగుండు సామాను పేల్చుకొంటూ జయ జయ ధ్వానాలతో బయలు దేరిన ఊరేగింపులో చాలామంది ప్రజలు పాల్గొన్నారు.

అభినందన సందేశాలు

ప్రఖ్యాత పాలకొల్లు బాలికల బుర్రకథ దళంవారు కేరళ కమ్యూనిస్టు కమిటీకి అభినందన సందేశం పంపారు.

తిరువూరుపట్టణ కమ్యూనిస్టు కమిటీ, పండితవిల్లూరు, తాడేశ్వరం, కైకలూరు కమ్యూనిస్టు కమిటీలు, చింతలపూడి తాలూకా కమిటీ అభినందన సందేశాలు పంపారు.

రాజమండ్రిలో సమావేశమయిన తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు కమిటీ ప్లీనం సమావేశం కేరళరాష్ట్ర కమ్యూనిస్టుపార్టీకి అభినందన సందేశం పంపారు.

కొచ్చిన్‌లో నౌకా నిర్మాణ కేంద్రం

బ్రిటిష నిపుణుల సలహా

న్యూఢిల్లీ, మే 21

భారతదేశంలో రెండవ నౌకాకేంద్ర నిర్మాణానికి సలహా యివ్వడంకోసం నియమితమైన బ్రిటిష్ నిపుణుల సంఘంవారు కేరళలోని ఎర్నాకుళంవద్ద కేంద్రాన్ని నిర్మించడం బాగుంటుందని సిఫార్సు చేశారు.

అయితే బ్రిటిష్ సలహాసంఘంవారు రెండవ నౌకా కేంద్రాన్ని నిర్మించడానికి అనువుగావుండే స్థలాలకై మొత్తం అయిదింటిని సూచించారు. కాని నౌకా నిర్మాణ కేంద్రంగా ఎక్కువగా తోడ్పడగల అవకాశాలు కొచ్చిన్ (ఎర్నాకుళంవద్ద) రేవుకున్నంత ఎక్కువగా ఇతర ప్రాంతాలకు లేవనే అభిప్రాయాన్ని వారు వెలిబుచ్చారు.

భారతదేశంలోని మొదటి నౌకా నిర్మాణ కేంద్రం ఆంధ్రలోని విశాఖలో వున్న విషయం పాఠకులకు విదితమే.

రెండో నౌకా నిర్మాణ కేంద్రం ఎక్కడ నిర్మించాలన్న విషయంలో యిటీవల కాలంలో పెద్ద వివాదం జరుగుతోంది. కొచ్చిన్ రేవువద్ద నిర్మించడానికి అన్నివిధాలా హెచ్చు అవకాశాలు వున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వంలోని పలుకుబడిలో గల కొందరు మంత్రులు గుజరాత్‌లోని కాండ్లాలో ఏర్పాటు చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

బ్రిటిష నిపుణుల సలహా సంఘం వారు తమ నివేదికను వారంరోజుల క్రిందటనే లండన్‌లోని భారత హైకమిషనర్‌కు అందజేశారు.

రెండవ నౌకా నిర్మాణ కేంద్రం స్థాపనకు కొచ్చిన్, కాండ్లా, ట్రోంబే, గేవల్ ఖలీ, మజ్‌గాం రేవులు చాలా అనువుగా వుండగలవని వారు తమ నివేదికలో పేర్కొని, కొచ్చిన్‌లో తతిమ్మా చోట్లకంటే హెచ్చు అనుకూల పరిస్థితులు వున్నాయని తెలిపారు.

బ్రిటిష్ నిపుణులు ఈ అయిదు స్థలాలనేగాక ఇంకా అనేక రేవులను కూడా సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు.

కొచ్చిన్‌లోవున్న అవకాశాలను గురించి వారు వివరించుతూ అక్కడ అవసరమైనంతగా కూలీలు లభ్యం కాగలరన్నారు. మజ్‌గాంలో కార్మికులు దొరకరన్నారు. ట్రోంబేలో కొంత త్రవ్వకం అవసరం అవుతుందన్నారు. గేవల్ ఖలీవద్ద సముద్రంలోకి వెడలడానికి వీలులేని హుగ్లీ నదివున్నదన్నారు. కాండ్లా పారిశ్రామిక ప్రాంతాలకు దూరంగా వున్నదన్నారు. అందువలన రెండో నౌకా నిర్మాణకేంద్రానికి, ఎర్నాకుళంలోని స్థలం అన్ని విధాలుగా అనుకూలంగా వుంటుందని వారు పేర్కొన్నారు.

ఈ నౌకా నిర్మాణ కేంద్రానికి 19 కోట్ల 16 లక్షల రూపాయలు ఖర్చుకాగలవని అంచనా వేశారు.

కొచ్చిన్‌లో నౌకా నిర్మాణ కేంద్రానికి అవసరమైన ఇతర పరిశ్రమలు యిప్పటికే చాలవున్నాయి. అదీగాక, రైలు రవాణా సౌకర్యాలు కూడా వున్నాయి.

వీటన్నింటివలన కొచ్చిన్ రేవువద్ద స్థలమే నౌకా నిర్మాణ కేంద్రానికి అనుకూలంగా వుండగలదని బ్రిటిష్ నిపుణులు సిఫార్సు చేశారు.

లెబనాన్‌కి అమెరికా ఆయుధాలు

న్యూయార్క్, మే 20

లెబనాన్‌కి ఆయుధాల్ని సరఫరా చేసే నిమిత్తం, అమెరికా వైమానిక దళాలకు చెందిన "గ్లోబ్ మాస్టర్" విమానాలు ఫ్రాంక్‌ఫర్ట్ (ప. జర్మనీ) నగరానికి చేరుకున్నట్లు వార్తలు తెల్పుతున్నాయి.

ఈ విమానాలు లెబనాన్ ప్రభుత్వానికి కావలసినంతగా ఆయుధాల్ని అందించడానికి, లెబనాన్ నుంచి అమెరికన్ పౌరుల్ని ఖాళీ చేయించడానికి వినియోగించబడవచ్చునని వాషింగ్టన్ అధికారులు చెప్పినట్లు భావించబడ్తోంది.

యుగోస్లేవియా ప్రథమ అణుశక్తి యంత్రం

సోవియట్ నుంచి నీటి సప్లయి

బెల్‌గ్రేడ్, మే 20

బెల్‌గ్రేడ్‌కి సమీపంలో వున్న బోరిస్ కిడ్రిక్ అణు భౌతిక విజ్ఞాన శాస్త్ర సంస్థలో, మొట్టమొదటి యుగోస్లావియా అణుశక్తి యంత్రం పని ప్రారంభించింది.

ఇది యుగోస్లావియాలోనే నిర్మించబడింది. మామూలు యురేనియంతోనే పని చేస్తుంది. పెద్ద ఎత్తున దీనికి కావాల్సిన నీటి సప్లయి అంతా సోవియట్ యూనియన్ నుంచే లభ్యమవుతుంది. యుగోస్లావియా - సోవియట్ దేశాలమధ్య జరిగిన ఒప్పందాన్ని అనుసరించే ఈ సహాయం లభిస్తుంది.

అఖిల భారత కార్మిక మహాసభ నిర్ణయాలు

ట్రేడ్‌యూనియన్ల నియమావళి గుర్తింపు విషయమై ఒప్పందం

నైనిటాల్, మే 21

వివిధ కార్మికసంఘాల మధ్య సంబంధాలను క్రమబద్ధంచేసే నియమావళి అమలుకు నేడిక్కడ నాలుగు కేంద్ర కార్మిక సంస్థల ప్రతినిధులు అంగీకారం తెల్పారు.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతన మూడు గంటలపాటు జరిగిన సమాలోచనల అనంతరం ప్రవర్తనకు సంబంధించిన నియమావళిని రూపొందించారు.

ఈ నియమావళిలోని ప్రాథమిక సూత్రాలలో ప్రధానమైనవి: [1] ఏ పరిశ్రమలోనైనాసరే, లేదా సంస్థలోగాని పనిచేసే ఉద్యోగి తన యిష్టం వచ్చిన యూనియన్‌లో చేరడానికి స్వేచ్ఛవుంది. ఈ విషయంలో ఎటువంటిఒత్తిడి ప్రయోగించబడదు. (2) రెండు సంఘాల్లో సభ్యత్వం ఉండకూడదు. (3) ట్రేడ్‌యూనియన్ల ప్రజాతంత్ర కార్యకలాపాల పట్ల గౌరవం చూపాలి. (4) ఆయా కార్యవర్గాలను యూనియన్ కార్యలయోద్యోగులకు ఎప్పుడూ ప్రజాతంత్ర ఎన్నికలు జరుగుతూ వుంటాయి. (5) కార్మికులవెనుకబాటుతనాన్ని, అమాయకత్వాన్ని ఏసంస్థ తనస్వప్రయోజనాలకు వినియోగించుకోకూడదు. ఏసంస్థాకూడా 'అతిగా' కోర్కెల్ని వెలిబుచ్చగూడదు॥ మొదలైనవి.

పారిశ్రామిక వివాదాల్ని పరిష్కరించడంలో నిర్బంధంగా తీర్పునిచ్చే పద్ధతిని ఆపివేయాలని చెప్పే ప్రతిపాదనను 16వ భారత కార్మిక మహాసభ వ్యతిరేకించింది. ఈమహాసభ నేటితో పూర్తయింది.

మహాసభ ఆఖరి సమావేశంలో పశ్చిమబెంగాల్ కార్మికమంత్రి శ్రీ అబ్దుస్ సత్తార్ చేసిన ప్రకటనపై కొంత వాగ్వివాదం చెలరేగింది. హాస్పిటల్స్‌లో జరిగే సమ్మెల్ని నిషేధించేందుకు ఒక చట్టాన్ని రూపొందించాలని తన ప్రభుత్వం తలపోస్తున్నట్లు శ్రీ సత్తార్ చెప్పారు. అప్పుడు కార్మిక ప్రతినిధులు ఈ ప్రకటనకు తమ అసమ్మతిని తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ సూచనను తిరస్కరించిన పారిశ్రామిక సంబంధాల మహాసభ కమిటీచేసిన నిర్ణయానికి శ్రీ సత్తార్ ప్రకటన వ్యతిరేకంగా వుందని కార్మిక ప్రతినిధులు పేర్కొన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టంనుంచి హాస్పిటల్స్ పనివారిని మినహాయించాలని పారిశ్రామిక సంబంధాల విషయమై ఏర్పడ్డ మహాసభ కమిటీ నిర్ణయించింది.

ట్రేడ్‌యూనియన్లను గుర్తించే విషయమై మహాసభ ఈ క్రింది సూత్రాల్ని రూపొందించింది:

1. ఒకటికంటే ఎక్కువ యూనియన్లు వున్నచోట, గుర్తించబడ్డ యూనియన్ మాత్రం రిజిస్టర్ అయిన పిదప కనీసం ఒక సంవత్సరకాలం పాటైనా కార్యకలాపాల్ని కొనసాగిస్తూ వుండాలి. ఒకే యూనియన్ ఉన్నచోట మాత్రం, ఈ నియమం పాటించ నవసరంలేదు.

2. పరిశ్రమలోని కార్మికుల్లో కనీసం 15 శాతమైనా యూనియన్ సభ్యత్వం ఉండాలి.

3. ఒక ప్రాంతంలోని పరిశ్రమలోని ట్రేడ్‌యూనియన్‌లో ఆ పరిశ్రమలోని కార్మికుల్లో కనీసం 25 శాతం సభ్యత్వం వుంటే స్థానికంగా ఆ ప్రాంతానికి ఆయూనియన్ ప్రాతినిధ్యం వహించవచ్చు.

4. ఒక యూనియన్ గుర్తించబడ్డప్పుడు దాని గుర్తింపు విషయమై రెండు సంవత్సరాల వరకు ఎట్టి మార్పు వుండకూడదు.

5. ఏదేని పరిశ్రమలో అనేక యూనియన్లుంటే, వాటిలో అత్యధిక సభ్యత్వంకల యూనియన్‌ని గుర్తించాలి.

6. ఒక ప్రాంతంలోని పరిశ్రమలోని కార్మికులకు ప్రాతినిధ్యం వహించే యూనియన్‌కి, ఆ పరిశ్రమలోని, అన్ని శాఖల్లో పనిచేసే కార్మికులకు ప్రాతినిధ్యం వహించే హక్కు వుంటుంది.

7. శిక్షణా నియమావళిని పాటించే యూనియన్లు మాత్రమే గుర్తింపు అర్హతను కలిగివుంటాయి.

8. నాలుగు కేంద్ర కార్మిక సంస్థల్లో దేనికీ అనుబంధంగాని ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ల విషయమై ప్రత్యేకంగా పరిశీలించాలి.

ఇండోనేషియాకు చైనా పోలెండ్, జెక్ వలంటీర్లు

పంపించగలమని ఆ మూడు దేశాల ప్రభుత్వాలు వాగ్దానం చేసినట్లు వార్త

జకార్తా, మే 20

విదేశాల సైనికసహాయంతో విద్రోహానికి ఒడిగట్టిన తిరుగుబాటుదార్లను అణచటంలో ఇండోనేషియా ప్రభుత్వానికి సహాయపడే నిమిత్తం వేలాది వాలంటీర్లను పంపటానికి తాము సిద్ధంగా వున్నామని చైనాప్రభుత్వం ఇండోనేషియా ప్రభుత్వానికి తెలియజేసింది.

ఇండోనేషియా ప్రభుత్వ ఉన్నతోద్యోగి ఒకరు ఈ విషయం నేడు పత్రికలవారికి వెల్లడించారు.

చైనా ప్రభుత్వంతో పాటు, పోలెండు, జెకోస్లావేకియా ప్రభుత్వాలుకూడా వాలంటీర్లను పంపిస్తామని తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

తూర్పు ఇండోనేషియాలో కుమింగ్‌టాంగ్ సేనలు దిగినవన్న వార్త ధృవపడిన పక్షంలో జకార్తా ప్రభుత్వం చైనా వాలంటీర్లసహాయం స్వీకరించటం తప్ప మరొక మార్గం వుండబోదని ప్రభుత్వోద్యోగి హెచ్చరించారు.

దేశంలో 18 - 40 సంవత్సరాల మధ్య వయస్సుగల స్త్రీ పురుషులంతా వచ్చి సైన్యంలో చేరాలని ఇండోనేషియా సర్వసేనాని మేజర్ జనరల్ అబ్దుల్ హారిస్ నసూతియన్ ఆదేశించిన కొద్ది గంటలకే చైనా వాలంటీర్ల విషయం వెల్లడైంది.

విదేశీ జోక్యం : సుబాండ్రియో హెచ్చరిక

ఇండోనేషియాలోని తిరుగుబాటు దార్లకు విదేశాలనుంచి సహాయం అందుతున్నదనీ, అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ ఈ విషయంలో నిర్దిష్టమైన వైఖరి అవలంబించాలనీ, తిరుగుబాటుదార్లకు లభిస్తున్న విదేశీ మద్దతు తక్షణం ఆపుచేయకపోతే పరిస్థితులు విషమించే ప్రమాదం కలదనీ ఇండోనేషియా విదేశాంగ మంత్రి సుబాండ్రియో అమెరికా రాయబారికి తీవ్రమైన హెచ్చరిక చేసినట్లు తెలుస్తున్నది.

తిరుగుబాటుదార్లకు లభిస్తున్న విదేశీ మద్దతును కనుక అమెరికా అరికట్టకపోతే, ఇండోనేషియాప్రభుత్వం ఈ మధ్యనే జకోస్లావేకియా నుంచి ఖరీదుచేసిన విమానాలను, ఇతర ఆధునికఆయుధాలను తిరుగుబాటుదార్లపై ప్రయోగించవలసి వస్తుందనికూడా ఆయన అమెరికాను హెచ్చరించారు.

సోకర్నో పిలుపు

ఇండోనేషియాలో తలెత్తిన విప్లవ ప్రతీఘాతుక శక్తులను రూపుమాపటంలో వెనుకంజవేయటం అంటూ వుండదనీ, ఇండోనేషియాలోని యావన్మంది ప్రజలు ఒక్కటై దుస్సాహసపరులు ప్రారంభించిన తిరుగుబాటును, విదేశీ దురాక్రమణను మట్టుపెట్టాలనీ ఇండోనేషియా అధ్యక్షుడు డాక్టరు సోకర్నో జాతీయ చైతన్య దీప్తి 50వ వార్షికోత్సవ సందర్భంలో విజ్ఞప్తి చేశారు. ఈ పోరాటంలో ప్రజలపక్షమే విజయం పొందతీరుతుందని ఆయన ఉద్ఘాటించారు.

రాజస్థాన్ బట్టల మిల్లు కార్మికుల జీవన పరిస్థితులు

జైపూర్, మే 20

రాజస్థాన్‌లో పారిశ్రామిక సంబంధాలు విషమరూపం ధరిస్తున్నట్లు కార్మిక సంఘాల, ఉద్యోగవర్గాల నుంచి వస్తున్న వార్తలు తెల్పుతున్నాయి.

ఇక్కడ బట్టల పరిశ్రమ ప్రధాన పరిశ్రమగా వుంది. ఈపరిశ్రమలోని సంబంధాలు నానాటికీ చెడిపోతున్నట్లు తెలుస్తోంది.

ఒక సంవత్సరం క్రితం రాష్ట్ర ప్రభుత్వం బట్టల పరిశ్రమ స్థితిగతుల్నిగూర్చి పరిశీలించేందుకు శ్రీ దేశపాండే అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ, నిపుణులుకాని కార్మికులకు కరువుభత్యంతో సహా 65 రూపాయలు కనీస వేతనంగా యివ్వాలని సిఫార్సు చేసింది.

శాస్త్రీయ పద్ధతులద్వారా వ్యవసాయోత్పత్తి

సమాజాభివృద్ధి మహాసభలో శ్రీ వి. టి. కృష్ణమాచారి ప్రసంగం

మౌంటుఅబూ, మే 20

భూవసతిని చక్కగా వినియోగించుకుని, ఆధునిక శాస్త్ర పరిశోధనా ఫలితాల్ని అనువర్తింప జేసుకోవడం ద్వారా గ్రామీణ ప్రజాజీవితాన్ని అభివృద్ధి పర్చడమే ద్వితీయప్రణాళిక లక్ష్యమని ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారి నేడిక్కడ చెప్పారు.

మరోవిధంగా చెప్పాలంటే, పంచవర్ష ప్రణాళికలు విజయవంతం కావడంతో జీవనస్థాయిలో వచ్చే అభివృద్ధిని గ్రామీణ కుటుంబాలన్నీ సంపూర్ణంగా అనుభవించేటట్టు చేయడమే ప్రణాళికా పథకాల లక్ష్యం అని ఆయన అన్నారు.

సమాజాభివృద్ధి వార్షిక మహాసభలో మాట్లాడుతూ శ్రీ కృష్ణమాచారి పైవిధంగా అన్నారు.

వ్యవసాయ, పారిశ్రామిక విషయాల మధ్య తేడాను చూపరాదని సమాజంలోని అన్నివర్గాల ప్రజలకు లాభం చేకూర్చే సమాజాభివృద్ధియే మన లక్ష్యం అని శ్రీ కృష్ణమాచారి పేర్కొన్నారు.

తలసరి ఆదాయాన్ని రెండింతలు పెంచాలనేదే ద్వితీయప్రణాళికలక్ష్యం అని ఆయన అన్నారు.

నీటిపారుదల సౌకర్యాలు

గతంలో బ్యారేజీలు గాని, డాముల్ని గాని, అలాగే కాలవల్ని గాని ప్రభుత్వమే నిర్మించేది. ఆ తర్వాత ప్రజలే తమకువలసిన పంట కాల్వల్ని [illegible] త్రవ్వుకునేవారు. ప్రథమ ప్రణాళిక రూపొందడంతో ప్రభుత్వ విధానాలు పూర్తిగా మారిపోయాయి. దేశంలోని నీటి వనరుల్ని సాధ్యమైనంత ఎక్కువ వినియోగంలోకి తెచ్చుకోవాలనేది ప్రణాళికా లక్ష్యం. అయితే మనకు లభ్యమైన నీటి వనర్ల కొద్ది భాగాన్ని మాత్రమే వినియోగించుకోవడం జరిగింది.

ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల్లో 1380 కోట్ల రూపాయలఖర్చుతో బహుముఖ ప్రయోజనాలుగల ప్రాజెక్టుల్నిగాని, పెద్ద, చిన్న తరగతి నీటిపారుదల పథకాల్నిగాని నిర్మించతలపెట్టాము. అయితే యిటువంటి బృహత్ కార్యక్రమంలో పాతపద్ధతుల్ని అనుసరించడం సవ్యం కాదు. మనం నూతన దృక్పథాన్ని అవలంబించాల్సి వుంటుంది.

నీటి పారుదల సౌకర్యాన్ని గనుక పాత పద్ధతుల్లోనే కొనసాగించామంటే, భారతదేశం కేవలం వడ్డీ రూపంలోనే 20 నుంచి 40 కోట్ల రూపాయల వరకు నష్టపోతుందని, ఈ మొత్తానికి రెండు మూడు రెట్లు పంటలో నష్టమొస్తుందని కూడా ఆయన [illegible].

ద్వితీయ ప్రణాళికలో పెద్ద, చిన్న ప్రాజెక్టులద్వారా 60 లక్షల ఎకరాల [illegible] అన్నారు. వ్యవసాయోత్పత్తికి అవసరమైన అభివృద్ధికర పద్ధతులకు సంబంధించిన పథకాల్ని గూర్చి ఆయన వివరించారు.

* * *

అణ్వస్త్రపరీక్ష నిలుపుదలకు తీసుకొనే ప్రతిచర్యకు తన ప్రభుత్వం బలపర్చుతుందని సౌదీ అరేబియా ప్రధాని సోవియట్‌కు అందచేసిన లేఖలో తెలిపారు.

బజారు ధరలు

విజయవాడ, మే 22

[మధ్యాహ్నం 1౦॥ 1 వరకు]

ధాన్యం ధరలు

24 నెంబరు (కొత్తవి)	రు.	26	8	0
కంకసన్నాలు		24	4	0
12 నెంబరు		24	0	0
అక్కుల్లు		23	4	0
కేసులు		23	0	0
గోదామణి		22	12	0

బియ్యం ధరలు

24 నెంబరు (కొత్తవి)	రు.	68	0	0
కంకసన్నాలు		57	0	0
12 నెంబరు		55	0	0
అక్కుల్లు		53	0	0
కేసులు		53	0	0
గోదామణి		52	0	0

అపరాల ధరలు

మినుములు 240 శే॥	రు.	46	0	0
కందులు 33-0-0		40	0	0
పల్లెపెసలు(మొగాలి)		54	0	0
పచ్చపెసలు 230 శే॥		54	8	0
శెనగలు (దేశవాళీ)		36	12	0
,, (పంజాబు)		32	12	0
ధనియాలు (26 కుంచాలు)		24	0	0
ఉలవలు		36	0	0
ఆముదాలు		41	8	0
కంచదార (ఉయ్యూరు)		107	8	0
కొబ్బరినూనె డబ్బా		88	0	0
[illegible]		8	4	0
బెల్లం ,, 8 8 0		5	12	0
మిర్చి ,, 13 0 0		18	0	0
ఉల్లి ,,		1	5	0
చింతపండు ,, 3 12 0		5	4	0
నువ్వులనూనె ,,		82	8	0
వేరుశెనగ పప్పు 177 శే॥		61/-	62/-	
[illegible]		16	2	0
,, కేక్ 160 పౌనులు		18	8	0
కొబ్బరికాయలు 1000		172	0	0
[illegible] 100		100	8	0

ఆంధ్ర రబ్బర్ వర్క్సు లిమిటెడ్

(వాలంటరీ లిక్విడేషన్‌లో నున్నది)
చంద్రమౌళి నగర్, అరండల్ పేట పోస్టు, గుంటూరు.

గుంటూరు రింగురోడ్డు నందలి పై ఫ్యాక్టరీ ఆవరణములో పై కంపెనీకి చెందిన బిల్డింగులు, యంత్రసామగ్రి, కెమికల్సు, కొయ్యసామగ్రి 31-5-58 తేదీన సా॥ 4గం॥లకు విక్రయింపబడునని అందరికి తెలియపర్చడమైనది.

ఎం. వి. కృష్ణారావు
లిక్విడేటరు

తప్పిపోయినాడు

నా కుమారుడు మాయకోటి సాంబశివరావు వయస్సు 6 సం॥లు సుమారు 3½ అడుగుల ఎత్తు, చామన చాయ, పేరు ఊరు, తల్లిదండ్రుల గురించి చెప్పగలడు. 6 రోజులనాడు తప్పిపోయినాడు. జాడ తెలిపిన వారికి తగిన బహుమతి యివ్వగలను.

మాయకోటి నాగయ్య,
చిలువూరు (పోస్టు) గుంటూరుజిల్లా.

కొటేషన్సు కావలెను

కృష్ణాపురం పంచాయితీకి సిమెంటు పైపులు సప్లయి చేయుటకు రిజిష్టరు కంపెనీలనుండి కొటేషన్సు కోరడమైనది. కొటేషన్సు 27-5-58 సాయంత్రం 4—0 గంటలకు పంచాయితీ ఆఫీసుకు చేరవలెను. పైపులు కృష్ణాపురం డెలివరి ఇవ్వవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవలెను.

గుళ్లపల్లి వెంకటరత్నమ్మ,
ప్రెసిడెంటు, 21-5-58.

డబ్ల్యు. జి. బి. కాలేజి భీమవరం

వేసవి సెలవులనంతరం ఈ కాలేజి 16-6-58 సోమవారం రోజున తిరిగి తెరువబడును. ఈ క్రింది కోర్సులలో శిక్షణ ఇవ్వబడును.

1. ప్రీ యూనివర్సిటీ. 2. బి. ఎ. బి. యస్. సి. బి. కామ్ లలో రెండు సంవత్సరముల డిగ్రీకోర్సు మరియు బి. ఎ.; బి. కామ్.; బి. యస్. సి. లలో మూడు సంవత్సరముల కోర్సులు.

పై కోర్సులలో ప్రవేశము 17-6-58 మంగళవారం నుండి తీసుకోబడును. పూర్తి వివరాలు మా ప్రాస్పెక్టస్‌లో కలవు. వలయువారు 10 న. పై. పోస్టేజి బిళ్ళలు పంపుతూ ఏ తరగతిలో తాము ప్రవేశము కోరుచున్నారో తెలియజేయుచూ దరఖాస్తు పంపిన వారికి ప్రాస్పెక్టస్ పంపబడును.

జి. లక్ష్మీనాథరావు, ప్రిన్సిపాల్.

పాలేర్లకుజరిగే అన్యాయాలు అరికట్టండి:

కార్యకర్తలకు కూలీ సంఘం ఆదేశం

విజయవాడ, మే 20

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుంటూరు బాపనయ్యగారి అధ్యక్షతన మే 20 న విజయవాడలోని సంఘ కార్యాలయంలో జరిగింది. ముఖ్యంగా సంఘ నిర్మాణ సమస్యలను చర్చించారు.

— ఖమ్మంమెట్టు తాలూకాలో జరిగిన సమ్మెబందీకి సంఘ కార్యకర్తలు వసూలుచేసిన 15 వేల రూపాయల పెనాల్టీలు (తా వా ప్లు) చెల్లవలసి కృషిచేసినందుకు ఆ కార్యకర్తలను అభినందించారు. అలా, జరుగనున్న సమ్మెబందీలకు అన్ని తాలూకాలలోని ముఖ్య కార్యకర్తలు హాజరు కావాలని కోరుతూ తీర్మానించారు. మునగాల, పోరంకి, పి. డబ్ల్యు. డి. బంజరు, చెరువు లోతట్టులనుండి సాగుదార్లను వెళ్లగొట్టి తొలగిస్తున్న విధానానికి వ్యతిరేకంగాను, పెనాల్టీలు తగ్గించాలని, అలాగే ఆక్షేపణ లేని బంజర్లకు పట్టాలు యివ్వాలని సమ్మెబందీ సందర్భంలో ఆఫీసర్లకు విన్నవించాలని కార్యకర్తలకు సూచన లిచ్చారు.

— ఆగస్టు 1, 2 వారాలలో తాలూకా మహాసభలు; 3, 4 వారాలలో జిల్లా మహాసభలు జరుపుటకు వీలుగా సభ్యత్వం చేర్పించవలెనని అవసరమైన సన్నాహాలు చేసుకోవాలని తాలూకా, జిల్లా కార్యకర్తలను కోరుతూ మరొక తీర్మానం చేశారు. అలాగే చేరినంతవరకు సభ్యత్వ రుసుం వెంటనే రాష్ట్ర సంఘ కోటా పంపవలెనని కార్యకర్తలను ఆదేశిస్తూ తీర్మానించారు.

ఏరువాక పౌర్ణమికి గాని, జూన్ 1 వ తేదీనగాని పాలేర్లు సర్వసామాన్యంగా మారుతూ వుంటారు. ఈ సంవత్సరం ఏరువాక పౌర్ణమి జూన్ 1 వ తేదీన వస్తుంది. తాలూకాలలోని ముఖ్య కార్యకర్తలు ప్రధాన కేంద్రాలలోనైనా పాలేర్ల స్థితిగతులను విచారించి రిపోర్టు పంపవలసిందిగా కోరుతూ తీర్మానించారు. పాలేర్లకు యివ్వవలసిన జీతాలు ఎగ్గొట్టడం, నాగాల పేరుతో జీతం దిగ్గోయడం అదిగాగల భూస్వాముల చర్యలను అరికట్టడానికి సాధ్యమైనంత వరకు కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.

దేవీకుళం ఉపఎన్నికలో అఖండ విజయం పొందినందుకు శ్రీ మతి రోశమ్మ పున్నూస్‌గారిని అభినందించుచునూ తీర్మానించారు.

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము

చిత్తూరు, మే 19

తిరుపూరు సి. డి. బ్లాకువారి ఆధ్వర్యమున ఈ నెల 16 నుండి 18 వరకు చిత్తూరులో గ్రామ సహాయక శిక్షణశిబిరము నిర్వహింపబడినది. వ్యవసాయము, పశుసంపదలపై ప్రసంగములు చర్చలు ఏర్పాటు చేయబడినవి.

16-5-58 న శిబిర నిర్వహణకమిటీ అధ్యక్షుడు శ్రీ కలరకోలను రామారావు జండా ప్రతిష్ఠించారు శ్రీ యం. ఆర్. అప్పారావు యం. ఎల్. ఏ. గారు "ప్రణాళికలు, వ్యవసాయము" గురించి ప్రసంగించారు. శ్రీ జి. వి. చలపతిరావు (బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు) శిబిర లక్ష్యములను విశదీకరించారు.

శ్రీ యం. వెంకటప్పయ్య (బ్లాకు కమిటీ వైస్ చైర్మన్) శ్రీ ఎ. బాసిరెడ్డి "ప్రణాళికలు - స్వశక్తి" గూర్చి ప్రసంగించారు. ఆధునిక వ్యవసాయ పరికరములు, మేలైన విత్తనములు, ఎరువులు, కంపోస్టు తయారు చేయుట మున్నగునవి ప్రదర్శన పూర్వకముగా తెలియజేసారు.

మూడుదినములు శ్రమదానము ఏర్పాటు చేయబడినది. సుమారు 100 గజాలరోడ్డు వేయబడినది. రాత్రి సినిమా ప్రదర్శనములు, ఇతర వినోదములు ఏర్పాటు చేశారు.

హోమియోపతి సంఘసభ

విజయవాడ, మే 19

పై సంఘ సమావేశము 18 వ తారీఖున డాక్టర్ కాడికొండ కామేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగినది. సమావేశములో డాక్టర్ నంగివాడ హనుమచ్ఛేషాచలపతిరావు "రోగి - రోగము" అను విషయములపై ప్రసంగించిరి. కార్యదర్శి సూర్యప్రకాశరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

బుగ్గారం ప్రజలపై భూస్వాముల కక్ష

బుగ్గారం, మే 17

బుగ్గారం ఉపఎన్నికలో శ్రీ బద్దం ఎల్లారెడ్డిని గెలిపించారనే కక్షతో కొంతమంది భూస్వాములు ఇంకా ప్రజలపై పగసాధిస్తున్నారనే వార్తలు నియోజకవర్గంలోని గ్రామాలనుండి వస్తున్నాయి.

ఇటీవల శ్రీ బద్దం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రేచపల్లె, సాగునూరు, లచ్చక్కపేట, సంగపేట, వేల్ల, ధర్మపురి, రాజారం, జైన మొదలగు గ్రామాలు పర్యటించినపుడు ప్రజలువారికి స్వాగతం తెల్పి, తమకష్టాలువివరించుకొన్నారు. ఈ గ్రామాలలోని ప్రజలు ఎక్కువమంది కూలీలు. వీరు, పట్టా భూముల్లోని ఇప్పచెట్లనుండి రాలిన పువ్వు తీసుకొనివచ్చి, దానితో కుడుములు మొదలయిన తినుబండారాలు చేసుకొని ఏదోవిధంగా ఆకలిబాధ తీర్చుకొనేవారు. వారి గుడిసెలకు కావలసిన మోదుగ, టేకు మొదలగు ఆకుకూడ ఇలానే తెచ్చుకొనేవారు. ఇప్పుడు తమ భూముల్లో ప్రవేశించకూడదనీ, ఆకు అలమూ తెచ్చుకోకూడదని భూస్వాములు బెదరిస్తున్నారు.

ఈ ప్రాంతాలలో పోరంబోకులు, బంచరాయిలు మొదలగు ప్రభుత్వ భూములు ఇంతవరకు పంచలేదు. పేదరైతులు, కూలీలు ఎవరైన వీటిని సాగుచేస్తామంటే, పటేలు పట్వారీలు "దండుగ"ల పేరుతో వారినుండి విపరీతంగా డబ్బు గుంజుతున్నారు. డబ్బు చెల్లించలేని వారితో పత్రాలు వ్రాయించుకొంటున్నారు.

గోరుచుట్టుపై రోకటి పోటువలె, వీటన్నిటికీ తోడు పొదుపుఉద్యమం సాకుతో అధికారులు ప్రజలనుండి ఎవరికి తాహతుకు తగినంతవారు వసూలు చేయడం ప్రారంభించారు. వసూలుచేసినడబ్బుకు రసీదు లివ్వడం లేదు.

శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారు తమ పర్యటన సందర్భంలో, ప్రజలు చెప్పినవన్నీ విని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తానని చెప్పుతూ ప్రజలు ఈ అన్యాయాలను సంఘీభావంతో ఎదుర్కొనడానికి సమీకృతం కావాలని ఉద్బోధించారు.

వాగుమడుగులో అగ్నిప్రమాదం

వాగుమడుగు, మే 20

పొడిలతాలూకా, వాగుమడుగు గ్రామంలో ఈనెల 9 వ తేది సాయంత్రం అగ్నిప్రమాదంలో 48 ఇండ్లు దగ్ధమై 20 వేల రూపాయల విలువగల ఆస్తినష్టమైంది. ఇండ్లలోనివారంతా కట్టుబట్టలతో మిగిలారు. 3 వందల బస్తాల ధాన్యం వేయిరూపాయల నగదు 4 బండ్లు, 6 గడ్డివాములు కొన్ని పశువులు పరశురామప్రీతి అయ్యాయి.

11 వ తేది శాసనసభ్యుడు శ్రీ యస్. కాశిరెడ్డి ఆ గ్రామానికివెళ్ళి పరామర్శించి పొరుగునగల చింతగుంట్ల, కొత్తపల్లిరైతులను, అగ్నిబాధితులకు సహాయం చేయమని కోరారు. ఆ రైతులు కొన్ని వేపచెట్లు ఇవ్వడాని కంగీకరించారు.

తరువాత శ్రీ కాశిరెడ్డి, కందుకూరు రివిన్యూ డివిజనల్ ఆఫీసరును కలసుకోగా, వారు అగ్నిబాధితులకు తగు సహాయం అందజేస్తానని వాగ్దానం చేశారు.

తాడేపల్లి కమ్యూనిస్టు పార్టీశాఖ సమావేశం

18-5-58 న గుంటూరు జిల్లా తాడేపల్లిలో పార్టీ సభ్యుల సమావేశము జరిగింది. సమావేశంలో పార్టీ అగ్రనేతలు ఎ. శివరామకృష్ణయ్యగారు పార్టీ కార్యక్రమాన్ని గురించి అమృతసర్ పార్టీ నిర్ణయాలు వివరించారు. తర్వాత పార్టీ ఆధ్వర్యాన ఒక యువజన గ్రంథాలయాన్ని నిర్మించాలని, యువకుల అభివృద్ధికి కృషిచేయాలని నిశ్చయించారు. అణ్వస్త్రపరీక్షలు ఆపుచేస్తూ ఏకపక్ష నిర్ణయము చేసినందుకు సోవియట్ కృషిని అభినందిస్తూ తక్కిన అగ్రరాజ్యాలుగూడా అణుఆయుధాల పరీక్షలను నిలుపుదలచేసి ప్రపంచ శాంతిని కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

ఆంధ్రనాటక కళా పరిషత్తు సభలు

జూన్ 2 నుండి ప్రారంభం

గుడివాడ, మే 20

ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యవర్గ సమావేశము ఈ నెల 18 న ఇక్కడ పరిషదధ్యక్షులు శ్రీ నంగ్యప్పారావు బహద్దరు వారి అధ్యక్షత క్రింద జరిగినది. శ్రీ రాజ వెంకటరామయ్య, పసల సూర్యచంద్రరావు మొదలగువారు సమావేశానికి వచ్చారు.

క్రిందటి సమావేశములో తీర్మానింప బడిన రీతిగా మహాసభలు మే నెలలో జరుపుటకువ్యవధిచాలనందున జూన్ నెల 2, 3, 4, 5 తేదీలలో గుడివాడలోనే జరపాలని నిశ్చయించారు. నాటికా నాటక ప్రాథమిక పరిశీలనాసభ్యులందరును పరిశీలన కార్యక్రమములో పాల్గొనుటకు వీలు కలుగకపోయినందున, నెల రోజులలో ఈ కార్యక్రమమంతా విజయవంతముగా నిర్వహించిన ఉపసంఘసభ్యులు శ్రీ యర్రోజు మాధవాచార్యులు, వడ్లమూడి సీతారామారావుగార్లను కృతజ్ఞతా పూర్వకతగా అభినందించారు. మహాసభలలో పోటీనిమిత్తము ఈక్రింది నాటికా నాటకాలు, దుర్యోధన పాత్రాభినేతలు, ఎన్నిక చేయబడ్డాయి.

నాటకాలు: (1) విజయ ఆర్ట్సు థియేటర్సు - పెదపాలపర్రు - "కొంగజపం" (2) అభ్యుదయ కళాసమితి - కర్నూలు - "జన్మహక్కు" (3) రసన సమాఖ్య - విజయవాడ - "దొంగవీరుడు" (4) నటరాజ కళాసమితి - శ్రీకాకుళం - "పంజరం" (5) విశ్వనాథ కళాసమితి - విశాఖపట్నం - "సమత" (6) కళావని - బాపట్ల - "తెరలో తెర" (7) ఆంధ్ర ఆర్ట్సు థియేటర్సు - బందరు - "ఒకే కుటుంబం" (8) ఇండియన్ నేషనల్ థియేటర్సు - హైద్రాబాదు - "అధికారి"

నాటికలు: (1) ఫ్రెండ్సు యూనియన్ డ్రమటిక్ ఎసోసియేషన్ పెనుగొండ - "స్వీకారము" (2) ప్రభాకర నాట్యమండలి - గుడివాడ - "చావకూడదు" (3) ఎం. సులేమాన్ మిత్ర సమాఖ్య మద్రాసు - "రైలుదోపిడి" (4) అభ్యుదయ కళాసమితి - ధవళేశ్వరం - "మనస్తత్వాలు" (5) ఆంధ్ర నాటక కళాసమితి - సామర్లకోట - "చలో ఢిల్లీ" (6) జాతీయకళామందిర్ - బాపట్ల - "కెరటాలు" (7) లలితకళాసమితి - వేటపాలెం "వెంకన్న కాపురం" (8) మహాత్మా ఆర్టు థియేటర్సు ఏలూరు "నిరవధి" (9) విజయ ఆర్టిస్టు డ్రమటిక్ ఎసోసియేషన్ విజయవాడ "సత్తిపెళ్ళి" (10) మిత్ర కళాసమితి నంద్యాల "ప్రత్యూష" (11) ఆంధ్ర ఆర్ట్సుథియేటర్సు విజయవాడ "మాయ మబ్బులు" (12) స్వతంత్ర భారత ఎమెచ్యూర్స్ పాలకొల్లు "బడిపంతులు"

దుర్యోధన పాత్రాభినేతలు

(అభ్యర్థులు 39 మంది)

(1) డా॥ యస్. వి. ఆర్. సాంబశివరావు (2) ధూళిపాల శీతారామశాస్త్రి (3) దుగ్గిరాల శేషగిరిరావు (4) ఎన్. వి. ఎల్. నరసింహాచార్యులు, (5) పి. రామమూర్తి, (6) పి. ఎస్. భాస్కరరావు, (7) కోడాలి ఆదిశేషయ్య, (8) గోనుగుంట రామయ్యగార్లు.

మహాసభలలో సర్వసభ్య సమావేశముతోబాటు నటీనటుల, రచయితల, ప్రయోక్తల సమావేశమొకటి ప్రత్యేకంగా జరుపుటకు తీర్మానించారు. ఆల్ ఇండియా రేడియో విజయవాడ కేంద్రము వారిని మహాసభల కార్యక్రమములు రిలే చేయించవలసినదనీ, ఆంధ్ర పత్రిక, ఆంధ్రప్రభ, విశాలాంధ్ర, ఆంధ్ర జనత, గోల్కొండ మున్నగు పత్రికల సంపాదకులు పరిషత్కార్యక్రమముల కిస్తున్న ప్రచారమునకు కృతజ్ఞత తెల్పుతూ, మహాసభల కార్యక్రమములకు సముచిత ప్రచారమొసంగవలయునని విజ్ఞప్తి చేశారు.

జగిత్యాలలో పార్టీ కార్యాలయ స్థాపన

బుగ్గారం, మే 20

జగిత్యాలలో కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం స్థాపించి, పార్టీ కార్యకర్తలు సముద్రోత్సాహంతో ప్రజల్లో పనిచేయడానికి పూనుకొంటున్నారు. ఆల్గొని నరసింహారాజు, శ్రీ రామన్నపేట రాజిరెడ్డి కార్యక్రమం ప్రారంభించారు. కార్యాలయం స్థాపించి నప్పటినుండి అనేకమంది ప్రజలు వచ్చి తమ సమస్యలను పార్టీ కార్యకర్తలకు తెలియజేస్తున్నారు.

మైకాగని కార్మిక నాయకుని నిరాహార దీక్ష

కూలీల తొలగింపుకు నిరసనగా

కలిచేడు, మే 20

చట్టవ్యతిరేకంగా కలిచేడు సీతారాం మైకాగని యజమానులు 82 మంది కార్మికులను పనినుండి తొలగించినందున, గనివద్ద ఈదినం ఉదయంనుండి గని కార్మికసంఘ సహాయకార్యదర్శి శ్రీ జక్కుల ఆదిశేషయ్య నిరాహారదీక్ష ప్రారంభించారు. ఈ విషయాన్ని మద్రాసు రీజనల్ లేబర్ కమిషనరుకు విశాఖపట్నం కన్సీలియేషన్ ఆఫీసరుకు తంతివార్తలుగా తెలియజేయబడింది.

ఉప్పు కొటారు కార్మికులకు షెడ్డుకూలి ప్రమాదం

నౌపడా, మే 17

నిన్న నౌపడా, మూలపేట ఉప్పు కొటారులలోని రేకుల షెడ్డు మీద పడి షెడ్డులో ఉన్న 21 మందికి తీవ్రమయిన గాయాలు తగిలాయి. మధ్యాహ్నం గాలివాన రావడం చూచి, కొటార్లలో పని చేస్తున్న కార్మికులు తలదాచుకోవడానికై రేకుల షెడ్డులోనికి పరుగెత్తారు. కొద్దిసేపటికి షెడ్డులు కూలి కూలీలపై బడ్డాయి. కొందరికి చేతులు విరుగుకొని పోయాయి. కొందరికి గుండెపై రాళ్లుపడి ఎదంతా వాచింది. వీరిలో 9 మంది ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్నారు.

నౌపడ, మూలపేట ఫ్యాక్టరీలలోని ఈ షెడ్డులు గత మార్చి నెలలో కార్మికుల విశ్రాంతికోసమై కట్టారు. ఈ కట్టడం సరిగాలేదని, కార్మికులు లోగడ ఎన్నోసారులు అధికారులకు తెల్పుతున్నప్పటికీ, ఎవరూ ఖాతరు చేయలేదు. ఈ ప్రమాదాన్ని గూర్చి ప్రభుత్వం వెంటనే విచారించాలని ఉప్పు కూలీసంఘఅధ్యక్షులు దుక్కా నారాయణగారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సంఘం తరఫున, క్షతగాత్రులకు రు 100/- మంజూరు చేశారు.

గుంటూరు సంస్కృత కళాశాల స్థాపనా సన్నాహాలు

గుంటూరు, మే 16

సంస్కృత విశ్వకళాపరిషత్తు గుంటూరుశాఖ కార్యదర్శి శ్రీ నేతి సుబ్బారావు ఇలా వ్రాస్తున్నారు:

ఈ సంవత్సరం జూలై నుండి గుంటూరులో సంస్కృత కళాశాలను ఏర్పాటుచేయవలెనని యొక తాత్కాలిక కమిటీ యేర్పడి ప్రయత్నములు చేయుచున్నది.

గుంటూరు రామచంద్రపుర అగ్రహార సభవారు 15 వేల రూపాయలను, పరమానంద సంస్కృత సమితి (బ్రాడీపేట 4వ లైను)వారు 5 వేల రూపాయలను సంస్కృత కళాశాలకు మూలధనంగా ఇచ్చుటకు తీర్మానించుకొన్నారు. సంస్కృత కళాశాల ప్రస్తుత ఉపయోగంకోసం డాక్టరు కొలచలమ వెంకట కృష్ణమూర్తిగారు తమ తాలూకు అరండల్ పేట 3 వ లైనులోని శ్రీరామకృష్ణ బ్రాహ్మణ ఉచిత విద్యార్థి గృహమును ఉచితంగా ఇచ్చుటకు అంగీకరించారు.

పై కమిటీవారు ఆంధ్ర యూనివర్సిటీ రిజిష్ట్రారుగారికి రికగ్నిషన్‌కై దరఖాస్తు పెట్టుకున్నారు. యూనివర్సిటీనుండి త్వరలో పర్మిషన్ ఆర్డరు రాగలదని కమిటీ ఆశించుచున్నది.

సంస్కృత కళాశాలలో ఈ సంవత్సరం సాహిత్యవిద్యా ప్రవీణ మొదటి తరగతియు, భాషాప్రవీణ మొదటి తరగతియు ప్రారంభింప నుద్దేశించారు.

యూనివర్సిటీ వారిచే సంస్కృత కమీషన్ సభ్యులుగా నియమింపబడిన శ్రీ యస్. టి. జి. వరదాచార్యులుగారు మొన్న ఇచ్చటికి వచ్చి విరాళములకు సంబంధించిన రికార్డును పరిశీలించి తమ సంతృప్తిని వెల్లడించి వెళ్ళారు.

ఎగుమతుల్ని ఎక్కువ చేసేందుకు నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించాలని తన అభిమతమని మద్రాసులో మాట్లాడుతూ కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఎల్. బి. శాస్త్రి అన్నారు.

లేఖలు

నల్లమాడ ఫిర్కాకు విద్యుచ్ఛక్తి సప్లయిచేయాలి

మహాశయా,

కదిరితాలూకాలో నల్లమాడఫిర్కా ప్రాంతానికి నల్లమాడ గ్రామమునకు చేరినపల్లెలకు, మరియు వంకరకుంట, రెడ్డిపల్లి, సానేవారిపల్లి; వేళ్ళమద్ది, యర్రవంకపల్లి, ఎనుములవాండ్లపల్లి, యింకావగైరా గ్రామాలలో సుమారు 2000 కపిలెబావులు వున్నవి. వేల ఎకరములలో అన్ని రకములలో పంటలు పండించుచున్నారు. కపిల సేద్యమువల్ల రైతులకు వ్యవసాయం ఖర్చులు ఎక్కువ. అందువల్ల నల్లమాడ నియోజక ప్రాంతపు ప్రజలు గత రెండు మూడు సంవత్సరములుగా విద్యుచ్ఛక్తి కావాలని అనేక రకాల ఆందోళన చేసినప్పటికిని యింతవరకు ఈ ప్రాంతమునకు విద్యుచ్ఛక్తి సప్లయిచేయుటకు ప్రభుత్వము ప్రయత్నించలేదు. గత సంవత్సరములో నల్లమాడ పంచాయితీబోర్డువారుకూడా ఈ విషయమై తీర్మానం చేశారు. 7 మైళ్లదూరంలో పాముదుర్తి దగ్గర విద్యుచ్ఛక్తి సప్లయి అవుతూనే వుంది. యీ సంవత్సరము ప్రదేశ్ మొత్తంపై మూడు వందల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేస్తామని యిటీవల శాసనసభలో ఈ పద్దుపై చర్చ సందర్భములో యీ శాఖామాత్యులు హామీనిగూడా యిచ్చిరి. కావున ప్రభుత్వము వారు త్వరలో యిక్కడి ప్రజానీకము యొక్క సౌకర్యము కొరకు మా విజ్ఞప్తిని అంగీకరించి నల్లమాడ నియోజకవర్గములో వెంటనే నల్లమాడ, వంకరకుంట, రెడ్డిపల్లి, ఎర్రవంకపల్లి, మలకవేముల, ఎనుములవాండ్లపల్లి వగైరా గ్రామాలకు త్వరలో సప్లయిచేయుటకు ప్రభుత్వమువారు కృషిచేస్తారని ఆశిస్తున్నాము.

ఇట్లు,
టి. నారాయణ,
ప్రజాశ్రేయోభిలాషి,
రైతు సంఘం - నల్లమాడ.

జీతం ఇయ్యని బడియజమానులు

అయ్యా,

సికింద్రాబాదు యస్. సి. సి. స్కూలులో జరుగుచున్న ఘోర దురంతములను గూర్చిన నిగూఢ సత్యములను కొన్నింటిని మీ యెదుట పెట్టదలచితిమి. గత రెండు సంవత్సరములుగా యీ స్కూలు పనిచేయుచున్నది. అయితే ఘోర దురవస్థల పాలయ్యేడి దుస్థితి ఉపాధ్యాయులమైన మాపైబడుట కడు శోచనీయం. మొదటి మూడుమాసములు రు. 45/- నాలుగవ మాసంనుండి రు. 75/-లు జీతం యిచ్చునట్లు హామీ యివ్వబడినాము. గాని ఆ హామీ నాటినుండి నేటివరకు అమలు జరపబడకపోవుట మాయెడల చూపిన నిర్లక్ష్యమునకును, నిర్దయకును నిశ్చిత సాక్ష్యములు. ప్రభుత్వ గ్రాంటులు ముందే పొందిన స్కూలు సెక్రటరీ గారిని మా జీతముల విషయం అడుగగా వారింకను ప్రభుత్వగ్రాంటు పొందకపోవడంవల్ల తమ హామీ నిలబెట్టుకోలేకపోతున్నామని అన్నారు.

గౌరవనీయులైన సెక్రటరీ సుందర్ రామన్ గారు వేసవి సెలవులకు స్కూలుమూసి ఇప్పుడు రాబోవు ప్రమాదములనుండి తప్పించుకొనుటకు విశ్వప్రయత్నములుచేస్తున్నారు. ఏప్రిల్, మే నెలల జీతాలు ఇంతవరకు మాకు రావలసిన బకాయిలు యిచ్చుటకు నిరాకరించుట సెక్రటరీ మా యెడల చేసిన ద్రోహం.

ఉన్నతాధికారులు తక్షణమే తగు చర్యలు గైకొని పేద ఉపాధ్యాయులమగు మాకు రావలసిన మొత్తములు యిప్పించవలసిందిగా కోరుతున్నాం.

ఉపాధ్యాయులు

"పిగిలం" స్టేషన్ పేరు మార్పు

ఆర్యా,

రేణిగుంట - గూడూరుసెక్షన్‌లో క్రొత్తగా నిర్మింపబడిన "పిగిలం" స్టేషన్ యొక్క పేరును జూన్ 1 వ తేదీ నుంచి మార్చబోతున్నారని పత్రికా ముఖమున ఓ ప్రకటన వెలువడింది. "పిగిలం"కు బదులు "నిడిగల్లు" అనే పేరుపెట్టబోతున్నట్లు దక్షిణరైల్వే ప్రజాసంఘాల ఉద్యోగి తెల్పినారు.

"పిగిలం" స్టేషన్ యిటీవలే అంటే ఎనిమిది మాసాలక్రితమే నిర్మాణం జరిగింది. మార్చి 20 వ తేదినుండి "పిగిలం" పేరుతో అన్ని స్టేషన్లకు టిక్కెట్లు యిష్యూచేయబడినవి. కాని ఇంతలో పేరును మార్చి ఇంకొకపేరు పెట్టటం అనేది అంత సవ్యమైనదిగాలేదు. ఈ పేరు మార్పులో ఎవరో కొందరు పట్టుబట్టి ప్రభుత్వాన్ని కోరినట్లు వుండేగాని వేరుగాదు. కాన కేంద్ర ప్రభుత్వంవారు దీన్ని దీర్ఘాలోచన సల్పి పైస్టేషన్ పేరును మార్చకుండా వుందురని కోరుతున్నాము.

ఇట్లు,
జె. కృష్ణయ్య, పిగిలం.

ఆంధ్రయూనివర్సిటీ బి. ఇడి. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 2

1958 మార్చి ఏప్రిల్ నెలలలో ఆంధ్ర యూనివర్సిటీ నిర్వహించిన బి.ఇడి. పరీక్షలో ఈ క్రింది నంబర్లు కలవారు ఉత్తీర్ణులైనారు.

ప్రథమ శ్రేణి

3 175 247 260

ద్వితీయ శ్రేణి

17 20 37 40 58 63 71 76 77
104 26 28 30 31 32 33 34 35
38 39 41 43 45 46 48 51 53 54
55 58 60 63 64 66 67 68 69 70
71 72 73 74 76 77 78 79 82 84
85 86 89 90 91 92 94 98 200 05
07 09 11 12 13 15 17 18 19 23
28 30 31 35 36 37 38 42 44 45
49 50 53 54 55 57 59 62 66 68
69 70 72 73 77 78 80 81 83
85 89 90 91 92 94 316 17 25 28
33 36 39 40 41 52 61 67 70 74
75 83 86 90 92 93 402

తృతీయ శ్రేణి

2 4 5 7 9 10 11 12 16 22 23
25 26 27 30 31 33 34 35 41 42
44 48 51 53 54 55 56 62 63 64
65 66 69 72 74 75 78 84 85 86
90 92 94 98 99 101 03 27 36 47
50 59 62 65 81 87 88 93 95 97
99 201 03 08 14 20 21 22 24 25
26 27 29 32 33 39 40 41 43 48
51 52 56 58 61 64 65 67 75 76
79 82 86 87 88 93 95 96 305 06
07 08 10 12 13 14 15 19 20 21
23 24 27 30 31 34 35 37 38 43
44 47 49 50 51 54 55 56 57 62
63 65 66 68 69 71 73 76 77 79
80 81 82 84 87 88 89 94 95 99
400 01.

1 వ భాగంలో ఉత్తీర్ణులైనవారు:
68 107 16 19 22 297 300 04 59.

2 వ భాగంలో ఉత్తీర్ణులైనవారు:
1 6 8 13 15 18 24 28 29 32
36 39 43 52 61 67 79 81 83 89
107 11 12 13 14 15 16 18 21
22 23 25 25-A 29 37 40 42 44
49 52 57 61 80 83 96 202 10
34 63 74 99 302 03 04 09 42
45 64 85 97 404.

మూడవ భాగంలో ఉత్తీర్ణులైనవారు
1 6 8 13 14 15 18 19 21 24
28 29 32 35 38 39 43 45 47 49
50 52 57 59 61 67 68 70 73
79 81 82 83 87 88 89 91 93 95
96 97 102 05 29 37 40 42 44 49
52 56 57 61 80 83 96 202 04
10 16 34 63 71 74 84 309 11
18 26 29 32 42 45 48 53 59 60
64 72 78 85 91 97 98

ఈ నంబర్లు గలవారి ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి.
46 80 100 322 346 353 396

బలము
దిట్టతనం
అందము
గల
ప్రెసిడెంటు
ఫౌంటెన్ కలము

జెరాడ్ ఎలక్ట్రిక్ ఇండస్ట్రీస్
38 మింట్ స్ట్రీట్ మద్రాస్-3.
ఆథరైజ్డు డీలర్లు:
రాహూస్ రేడియోమార్ట్,
స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు 2.
గోలి భీమారావు,
మెయిన్‌రోడ్, తెనాలి.



అవును, అందరూ నన్ను మెచ్చుకుంటారు...
నేను ఎక్కడికి వెళ్లితే, అక్కడల్లా వెలుగు, ఆనందాన్ని తీసుకుని వెళ్లుతాను కనుక అందరితోను నేను యిట్టే స్నేహం చేసుకుంటాను. కళ్లు చెదరని, చక్కని వెలుతురు నేను యిస్తాను. నన్నే సర్వదా మీకు శాశ్వతమైన అతిథిగా ఎందుకు వుంచుకోరు?
రేడియో సాఫ్ట్‌లైట్ ల్యాంపులు
రేడియో ల్యాంప్ వర్క్సు లిమిటెడ్,
బొంబాయి . కలకత్తా . ఢిల్లీ . కాన్పూరు . మద్రాసు . ఇండోర్.

ఈ సీజన్‌కు మంచి బహుమతి
ఉషా ఫిక్సెడ్ 12" టేబుల్ ఫాన్ / ఎ. సి. మాత్రం
- తక్కువ కరెంటు ఖర్చు
- తక్కువ ఖర్చులోనే రక్షణనిచ్చు క్లోజ్‌చేయబడిన ఫాన్.
- ఎక్సైజు డ్యూటీతో కలిపి రు. 55/- లు మాత్రమే.
- సేల్సుటాక్సు, యితర లోకల్ పన్నులు అదనం.



దగ్గరనున్న డీలరువద్ద వెంటనే కొనండి
ఇది తయారు చేసినవారు:
ది జె ఇంజనీరింగ్ వర్క్సు లి॥ కలకత్తా
హోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
ఏజెంట్సు & డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లి॥ కలకత్తా
మద్రాస్ ఆఫీస్: 120 ఆర్మీనియన్ వీధి,
గ్రామ్సు: "USHAKO" ఫోన్: 2278

షేక్ అబ్దుల్లా అనుచరుల కుట్రలు

మాజీ రివెన్యూ మంత్రిపై రాజద్రోహనేరం క్రింద కేసు

శ్రీనగర్, మే 21

కాశ్మీర్ మాజీ రివెన్యూ మంత్రీ, పాకిస్తాన్ అనుకూల 'ప్లెబిసైట్ ఫ్రంట్' సంస్థ నిర్మాతా అయిన మీర్జా అఫ్జల్ బేగ్‌పైన నలుగురు పాకిస్తాన్ గూఢచారులపైనా, మరొక 16 గురిపైనా కాశ్మీర్ ప్రభుత్వం రాజద్రోహ నేరం క్రింద కేసులు పెట్టింది.

కాశ్మీర్ ప్రభుత్వాన్ని పడగొట్టి దౌర్జన్యంతో కాశ్మీర్‌ని పాకిస్తాన్‌లో కలపడానికి కుట్రలు పన్నారని ప్రభుత్వం వీరిపై అభియోగం తెచ్చింది.

పాకిస్తాన్ గూఢచారుల, అధికారుల సహాయం పొందడానికీ, వారి వద్దనుండి డబ్బునూ, ఆయుధాలనూ మందుగుండునూ, ఇతర సామాగ్రినీ వీరు పొందడానికి అంగీకరించారని ఈ అభియోగంలో వివరించారు.

మీర్జాబేగ్‌నీ, షేక్ అబ్దుల్లానూ అరెస్టుచేసి ఉంచిన కుద్ సబ్‌జైలూ, శ్రీనగర్ పట్టణమూ ఈ కుట్రకు ప్రధాన కేంద్రమనీ అభియోగంలో పేర్కొన్నారు.

కుట్రకు సంబంధించిన ఆదేశాలు మొదలైనవాటిని, ఖైదీలనుచూడ్డానికి వచ్చే షేక్ అబ్దుల్లా భార్యా మొదలైన వారి ద్వారా కుద్ సబ్‌జైలు నుండి బయటికి పంపుతున్నారని తెలిపారు.

ప్రభుత్వం పట్ల ప్రజల్లో అసంతృప్తినీ, ద్వేషాన్నీ రెచ్చగొట్టడమూ, ప్రజల్లో పరస్పర విద్వేషాలను రగుల్కొలపడమూ, శాంతి భద్రతలను భగ్నంచేసి కల్లోలాన్ని కలిగించడమూ—ఇవే ఈ కుట్రదారుల ఉద్దేశాలన్నారు.

1954 లో మీర్జా అఫ్జల్ బేగ్ 'యుద్ధసమితి' అని ఒక సంస్థను పెట్టి దానిద్వారా ఈ కుట్రకు సంబంధించిన కార్యకలాపాలనుసాగించేవాడనీ, ఆ తరువాత ఆ సంస్థ పేరును 'ప్లెబిసైట్ ఫ్రంటు'గా మార్చాడనీ వివరించారు.

ఈ కుట్రను కొనసాగించేందుకు షేక్ అబ్దుల్లాభార్య పాకిస్తాన్ గూఢచారులనూ, పాకిస్తాన్ అధికారులనూ కలుసుకొని ప్రస్తుత ప్రభుత్వాన్ని పడగొట్టి, కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో చేర్చేందుకు మార్గాలను గురించి ఆలోచనలు సాగించిందన్నారు.

శ్రీనగర్‌లోనూ, మరికొన్ని చోట్లా పాకిస్తాన్ గూఢచారులతో ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు పెట్టుకొనేవారనీ, ఆయుధాలనూ మందుగుండు సామగ్రిని వారి వద్ద నుండి పొందారనీ, వలంటీర్ దళాలను కూడా తయారుచేసి ముస్లింలలో మత విద్వేషాన్ని రెచ్చగొట్టారనీ ఈ అభియోగపత్రంలో వివరించారు.

అయితే అబ్దుల్లా భార్యాపై కేసు పెట్టలేదు.

పాక్ కాల్పులపై భారత ప్రభుత్వ తీవ్ర నిరసన

కరాచీ, మే 21

అస్సాం సరిహద్దు ప్రాంతంలో పాకిస్తాన్‌వారు భారతీయులపై కాల్పులు జరుపుతున్నందుకు భారత ప్రభుత్వం పాక్ ప్రభుత్వానికి నేడు తీవ్రనిరసనను తెలియజేసింది "ఇది అకారణ దురాక్రమణ చర్య" అని ఈ నిరసన పత్రంలో పేర్కొన్నారు.

భారత భూభాగంలో సరిహద్దుకు చాల దూరంలో ఉన్న సుర్మానది ప్రాంతంపై జరిపిన కాల్పులను ఈ ఖండన పత్రంలో ప్రత్యేకంగా పేర్కొన్నారని తెలుస్తోంది.

కరాచీలోని భారత డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. వి. పద్మనాభన్ ఈ ఖండన పత్రాన్ని విదేశాంగ శాఖకు స్వయంగా అందజేశారు.

పాకిస్తాన్ ప్రభుత్వం ఈ పరిస్థితి నంతటినీ జాగ్రత్తగా పరిశీలిస్తున్నదనీ, ఏదో ఒక నిర్ణయం జరగడానికి ఒకటి రెండురోజులు పట్టవచ్చుననీ పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు.

సోవియట్ సరిహద్దు ప్రాంతంలో బ్రిటిష్ గూఢచారి చర్యలు

లండన్, మే 21

సోవియట్ సరిహద్దుప్రాంతాల్లో గూఢచారి కార్యకలాపాలను సాగించేందుకు బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులనువివరిస్తూ ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులిద్దరు ఒక వ్యాసం ప్రకటించారు. ఇందుకు బ్రిటిష్ ప్రభుత్వం వారిపై కేసు పెట్టింది.

జంషెడ్పూర్‌లో పోలీసు కాల్పులు

నగరంలో కర్ఫ్యూ విధింపు

జమ్‌షెడ్‌పూర్, మే 21

జమ్‌షెడ్‌పూర్‌లోని టాటా ఇనుము, ఉక్కు కంపెనీ కార్మికులపై పోలీసులు ఈవేళ తిరిగి రెండుసార్లు కాల్పులు జరిపారు. నగరంలో శాంతిభద్రతలను కాపాడడానికంటూ పౌర పరిపాలనాధికారులు సైనికదళాలను రప్పించారు. ఈవేళ మధ్యాహ్నంనుండి నగరంలో 24 గంటల కర్ఫ్యూని అమలు జరిపారు.

ఈవేళ ఉదయం పదకొండు గంటలప్పుడు సాక్షి పేటలోని బసంత్ సినిమా సమీపంలో పోలీసులు పదిబారులు ప్రేల్చారు. సాయుధ పోలీసులను వెంటబెట్టుకొస్తున్న మేజస్ట్రేటును, నిన్నటి కాల్పులతో ఉద్రిక్తులైన సుమారు అయిదు వేలమంది ప్రజలు చుట్టుముట్టారనీ, వారిపై తుపాకులు ప్రేల్చవలసి వచ్చిందనీ అధికారుల కథనం.

నలుగురికో అయిదుగురికో మాత్రమే దెబ్బలు తగిలి ఉంటాయని అధికారులు అంటున్నారు. అయితే వారిని ప్రదర్శకులే మోసుకు వెళ్ళిపోయారట.

అదే పేటలో, మజ్దూర్ యూనియన్ కార్యాలయం సమీపంలో కొంతమంది పోలీసులతో కలిసి ఉన్న సబ్ డివిజనల్ ఆఫీసర్‌ను చుట్టుముట్టారనీ, అక్కడకూడా పోలీసులు రెండుబారులు ప్రేల్చారనీ అధికారులు తెలిపారు.

నగరంలో 24 గంటల కర్ఫ్యూ ఉత్తరువును అమలుజరిపారు.

ఈవేళ మరొక యాభైమందిని అరెస్టు చేశారు.

సైనిక సహాయానికై అభ్యర్థన

నగరంలో, అందులోనూ నిన్న కాల్పులు జరిగిన సాక్షి ప్రాంతంలో పరిస్థితులు ఈ వేళ ఉదయం మరింత విషమించాయి. ఆస్తిపాస్తులకూ, శాంతిభద్రతల రక్షణకూ సైనిక దళాల సహాయాన్ని పౌర పరిపాలనాధికారులు అభ్యర్థించారు.

సాక్షి ప్రాంతంలో కోఆపరేటివ్ స్టోరునీ, పోస్టాఫీసునీ, ఒక పెట్రోలు పంపునీ, టాటా కంపెనీ ఆఫీసు భవనాన్నొకదానినీ ప్రజలు తగులబెట్టారని అధికారులు అంటున్నారు. నిన్న రాత్రి రెండు స్టేట్ బస్సులనూ, ఈ వేళ రెండు కంపెనీ కారులనూ తగులబెట్టారని పాట్నాలో బీహారు ప్రభుత్వ ప్రతినిధి పత్రికా విలేఖరులతో అన్నారని వార్త.

జంషెడ్‌పూర్ కాల్పులు

బెంగాల్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఖండన

కలకత్తా, మే 21

"శాంతియుతంగా వ్యవహరిస్తున్న జంషెడ్‌పూర్ కార్మికులపై పోలీసులు హింసాకాండను ప్రారంభించారు"ని ఖండిస్తూ బెంగాల్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం నేడొక ప్రకటన చేసింది.

అక్కడి పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం ఈ స్థితికి రానిచ్చినందుకు ఈ ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. జాతీయ ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రధాన భాగమైన ఈ పరిశ్రమను అధికారులు నిరంకుశంగా మూసివేశారనీ, ఈ పరిస్థితి ఏర్పడేందుకు కేంద్ర ప్రభుత్వం ఈవిధంగా తోడ్పడినట్లు కనబడుతున్నదనీ వివరించారు.

ఇప్పుడైనా కేంద్ర ప్రభుత్వం తక్షణం జోక్యం కలిగించుకొని, ఈ సమస్య శాంతియుతంగానూ, సంతృప్తికరంగానూ పరిష్కారమయేలా చూడాలని కోరారు.

* * *

సైప్రస్ జాతీయోద్యమ నాయకుడు ఆర్చిబిషప్ మకరియోస్ వచ్చే నెలలో లండన్ సందర్శిస్తారట.

వాషింగ్టన్, మే 21

అమెరికా ప్రభుత్వం పశ్చిమ జర్మనీలోని తమ టాంకుల నిలవల్లో నుంచి కొన్నింటిని ఈ వారంలో లెబనాన్‌కు పంపడానికి సమాయత్తం చేస్తున్నదని అధికారులు నేడిక్కడ తెలిపారు.

జమ్‌షెడ్‌పూర్ కాల్పులు మహా దారుణం

శ్రీ రాజబహదూర్ గౌడ్, కె. ఎల్. నరసింహంగార్ల ప్రకటన

('విశాలాంధ్ర' విలేఖరి)

హైద్రాబాదు, మే 21

జమ్‌షెడ్‌పూర్‌లో సమ్మె చేస్తున్న కార్మికులపై సైన్యాన్ని రావించి కాల్పులు జరిపించడాన్ని దేశంలోని కార్మిక నాయకులూ, ప్రజాతంత్రవాదులూ అంతా తీవ్రంగా ఖండించవలసి వుంటుందని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రాజబహదూర్ గౌడ్, ఆంధ్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిలు కార్యదర్శి శ్రీ కె. ఎల్. నరసింహంగార్లు నేడొక ప్రకటన చేశారు.

కార్మిక తగాదాలను ట్రేడు యూనియన్ నాయకులతో సంప్రదించి పరిష్కరించడానికి మారు దమననీతిని ప్రయోగించడం చాలా దారుణం అని పేర్కొన్నారు. వీరి ప్రకటనలో ఇంకా ఇలా వుంది:

ప్రభుత్వమూ, యజమానులూ—కార్మికులూ పాల్గొన్న త్రైపాక్షిక ఒప్పందాన్ని ఇప్పుడు జమ్‌షెడ్‌పూర్‌లో అగ్నిపరీక్షకు పెట్టారు.

జీతాల పరిష్కారం తదితర కోర్కెల విషయమై పరిష్కారం కుదుర్చుకోవడం కోసం తమతో సంప్రతించాలని అఖిలభారత ట్రేడు యూనియన్ కాంగ్రెసువారు టాటావారిని కోరుతూ వచ్చారు. కాని టాటావారు ఆ కోర్కెను తిరస్కరించారు. అప్పుడు ఏ యూనియన్‌కి ఎక్కువబలం వుందో తెలుసుకునేందుకై బాలెట్ నిర్వహించడానికికూడా మా యూనియన్ సిద్ధపడింది. అయినా టాటావారు పట్టించుకోలేదు. అప్పుడుఅఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసువారు మే 12 వ తేదీన లాంఛన సమ్మెకు పిలుపు ఇచ్చారు. ఆ సమ్మెతో అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ వెనక ఎంతమంది కార్మికులున్నారో స్పష్టంగా వ్యక్తమయింది.

టాటావారు ఈ వాస్తవాన్ని గుర్తించకుండా కయ్యానికి దిగారు. యూనియన్ కార్యకర్తలు 40 మందిపై ఆరోపణలు బనాయించారు. అప్పటికికూడా వారు వాస్తవాలను గమనించలేదు.

ఆ తర్వాత శాంతియుతంగావున్న కార్మికులపై అరెస్టులు, బాష్పవాయు ప్రయోగాలు కాల్పులు సాగించారు.

క్రమశిక్షణ కావాలి, క్రమశిక్షణ కావాలి అని నీతులుచెప్పే పెద్ద మనుషులు మెజారిటీ యూనియన్‌ని కాదని కార్మిక హక్కులకు భంగకరంగా ప్రవర్తించే "నమ్మిన బంట్లు అయిన ఐయన్‌టియుసి"తో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా దారుణ దమన నీతికి దిగడం ద్వారా అట్టిక్రమశిక్షణను నెలకొల్పడం సాధ్యంకాదన్న విషయాన్ని గుర్తించాలి.

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆధ్వర్యాన గల యూనియన్‌కు ఏవో రాజకీయ వుద్దేశ్యాలను ఆపాదించడానికి యజమానులు ప్రయత్నం చేస్తున్నారు. విదేశీమారకం, రుణం లాంటి రాజకీయాలతో తమకు ఏమీ నిమిత్తంలేదని భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు స్పష్టంగా ప్రకటించింది.

కర్ఫ్యూను వెంటనే అంతంచేసి, నిర్బంధంలోవున్న కార్మికులను విడుదలచేసి మామూలు పరిస్థితులను నెలకొల్పవలసిందనీ, మజ్దూరు సంఘం నాయకులతో వెంటనేసంప్రతింపులు ప్రారంభించవలసిందనీ మేం కోరుతున్నాం.

ట్రేడు యూనియన్ నాయకులు ప్రజాతంత్ర వాదులు ఈ పరిస్థితిలో జోక్యం చేసుకొని ప్రభుత్వం మీద టాటా వారి మీద ఉత్తరాలు తీర్మానాల ద్వారా ఒత్తిడి తెచ్చి ఈ ప్రమాదకర పంథా నుంచి వారిని మళ్ళించవలసిందని విజ్ఞప్తిచేస్తున్నాం.

భూపేశ్ గుప్త, జ్యోతిబాసుల ప్రకటన

కలకత్తా, మే 21

జమ్‌షెడ్‌పూర్‌లో శాంతియుతంగా వున్న కార్మికులపై కాల్పులు సాగించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్ గుప్త, పశ్చిమ బెంగాలు శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఇలా వుంది:

బీహారు పోలీసులు టాటావారివద్ద కొలువుచేస్తున్నట్లు కనిపిస్తోంది. టాటావారు చేసే దారుణాలకు మద్దతు నివ్వడంకోసం సేనలను కూడా రావించినట్లు వార్తలు వచ్చాయి. దేశరక్షణపేర మన సేనలకు ఎక్కువ మొత్తం మంజూరుచేయాలని నిరంతరం పార్లమెంటులో వాదించే రక్షణమంత్రి ప్రభుత్వ సేనలను టాటా వారి అధీనంలో వుంచడం చాలా సిగ్గుచేటు.

పార్లమెంటు కమ్యూనిస్టు పక్షం తరఫున శ్రీమతి రేణూచక్రవర్తి శ్రీ ఇలియాస్‌లు జమ్‌షెడ్‌పూర్‌కు బయలుదేరారు. వీరు అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలిస్తారు.

ఖనిజ సంపదను వెలికి తీయడం అవసరం

ఖనిజ పరిశ్రమల సలహా సంఘంలో శ్రీ కళా వెంకట్రావుగారి ప్రసంగం

హైద్రాబాదు, మే 21

భారతదేశంలోని అపార ఖనిజ సంపదను గురించి మనకు తెలిసినది కొద్దిమాత్రమే నని ఆంధ్ర రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు అఖిల భారత ఖనిజ సలహాసంఘం ఆరవ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ నేడు చెప్పారు.

భూగర్భంలో దాగివున్న అపార ఖనిజసంపదను వెలికితీయడం కోసం భూగర్భ పరిశోధక శాఖవారు దేశమంతటా ముమ్మరంగా పరిశోధనలు సాగించాలని ఆయన సలహా ఇచ్చారు.

గోదావరి లోయలోగల ఖనిజ సంపదను ముఖ్యంగా బొగ్గును గురించి పరిశోధనలు సాగించవలసిందని ఆంధ్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందన్నారు. ఈ పరిశోధనకు కావలసిన ధనాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అప్పజెప్పిందన్నారు.

ఆంధ్రదేశంలో వ్యవసాయ సంపదతోపాటు ఖనిజసంపదకూడా వుందన్నారు. ఇనుము, బొగ్గు, అభ్రకం, మాంగనీసు, పుష్కలంగా వున్నాయన్నారు. మోనజైట్ ఇసుక కావలసినంత వుంది. కొంతవరకు రాగి, సత్తుకూడా దొరుకుతున్నాయి.

వ్యావసాయికంగా, పారిశ్రామికంగా కూడా పెంపొందిననాడు ఆంధ్ర దేశం ఆదర్శప్రాయంగా వుండగలదు అని శ్రీ కళా వెంకటరావుగారన్నారు.

గుంటూరు జిల్లాబోర్డులో 74 ఉపాధ్యాయుల తొలగింపు

స్పెషల్ ఆఫీసరు ఉత్తర్వు అక్రమమని ఉపాధ్యాయ సంఘ తీర్మానం

పల్నాడు, మే 20

ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పెంచుతూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును ఆధారంగా చేసుకొని, గుంటూరు జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరు, 74 మంది జిల్లాబోర్డు ప్రాథమికోపాధ్యాయులనుపనినుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేసారు. వీరంతా 6 సంవత్సరాలకు పైగా జిల్లాబోర్డులో పనిచేస్తూ 3, 4 ఇంక్రిమెంట్లు కూడా పొందారు.

ఈ ఉత్తర్వు చాలా అక్రమమని, వెంటనే వీరికి జారీచేసిన రిట్రెంచ్‌మెంటు ఉత్తర్వును నిలుపుదలచేస్తూ, ఉపాధ్యాయులలో నిరుద్యోగం రాకుండా చూడాలని ఆంధ్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ నెల 18 వ తేదీ ఇక్కడ సమావేశమైన పల్నాడుతాలూకా ప్రాథమికోపాధ్యాయుల కార్యవర్గం తీర్మానించింది. సమావేశానికి శ్రీ జె. రామలింగయ్య అధ్యక్షత వహించారు.

ప్రాథమికోపాధ్యాయుల జీతాల పెంపుదలకు రాష్ట్ర బడ్జెటులో కేటాయించిన మొత్తాన్ని ఆంధ్ర ప్రభుత్వం వినియోగపరుస్తూ, 1958 జూన్ నెల నుండి రు. 6 లు అదనంగా జీతమివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

రాజధాని విశేషాలు

గ్రంథాలయాలు: పఠనాలయాలు

హైద్రాబాద్ మే 21

గ్రంథాలయాలకు, పఠనాలయాలకు డబ్బు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులు పంపుకొనే గడువును హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌వారు పొడిగించారు.

స్వల్పాదాయంవచ్చే వారిపై వృత్తిపన్ను వేసే సమస్య

నెలకు 100 రూపాయలలోపు ఆదాయంవచ్చే వారిపైనకూడా వృత్తిపన్ను విధించేవిషయం ఆలోచించాలని రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థల కార్యదర్శి చేసిన సూచనను హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో చర్చించారు.

ఈ సూచన తమకు ఆమోదకరం కాదని కార్పొరేషన్ సభ్యులు తీర్మానించారు. అలాగే కంపెనీలను వృత్తిపన్ను నుంచి మినహాయించాలంటూ స్థానిక సంస్థలశాఖ కార్యదర్శి చేసిన సూచనను కూడా కార్పొరేషన్‌వారు తిరస్కరించారు.

అంతకుముందు డాక్టర్ ఖాన్ సాహెబ్ మరణానికి సానుతాపం తెలుపుతూ కార్పొరేషన్ సమావేశంలో తీర్మానించారు.

మునిసిపల్ కార్మికుల కోర్కెలను కార్మిక ఉపసంఘానికి నివేదించాలని నిర్ణయించారు.

కేరళ భూసంస్కరణల బిల్లు సాక్ష్యాల సేకరణ

కన్ననూరు, మే 21

కేరళ భూసంస్కరణల బిల్లుపై సెలెక్టు కమిటీవారు సాక్ష్యాలు సేకరిస్తున్నారు. కన్ననూరు జిల్లా కర్షకసంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ టి. వి. అచ్యుతన్ నాయర్, ఎ. కె. పొదువల్ నేడు సాక్ష్యంఇచ్చారు. సెలెక్టు కమిటీకి కేరళ న్యాయశాఖా మంత్రి శ్రీ కృష్ణయ్యర్ అధ్యక్షత వహించారు.

కమిటీవారి సాక్ష్యసేకరణ ఇక్కడ నేటి మధ్యాహ్నంతో ముగిసింది.



నేడే చూడండి!
మహత్తర జానపద చిత్రం.
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి
వీరప్రతాప్
దర్శకత్వం టి. ప్రకాశరావు..
మాటలు, పాటలు శ్రీ. శ్రీ.
సంగీతం టి. చలపతిరావు.
కెమెరా విన్సెంట్.
KRISHNA

సంపాదకవర్గం : మద్దుకూరి చంద్రశేఖరరావు (అధ్యక్షుడు); కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి - ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్ : విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, విజయవాడ-2.